సాక్షి 24|7

ప్రకాశం

సోమవారం 28-8-2017



కొత్తపట్నం సముద్రంలో నిమజ్జనం చేస్తున్న వినాయక ప్రతిమ

బై..బై గణేషా

వినాయక చవితి సందర్భంగా మండపాల్లో ఏర్పాటు చేసిన భారీ గణేష్ విగ్రహాలను మూడో రోజు ఆదివారం భక్తులు నిమజ్జనం చేశారు.

- చిత్రమాలిక సెంటర్‌స్ప్రెడ్‌లో



ఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహం

వేడుకలో విషాదం

- వినాయక నిమజ్జనంలో అపశ్రుతి
- రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని నలుగురు దుర్మరణం, మరొకరి పరిస్థితి విషమం
- మృతుల్లో ఇద్దరిది ఒంగోలు, మరో ఇద్దరిది టంగుటూరు మండలం కందులూరు
- కొత్తపట్నం మండలం ఈతముక్కల వద్ద ఘటన

ఉత్సాహంగా వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన వారు విగత జీవులై తిరిగొచ్చారు. చేతికందివచ్చిన కొడుకులు నవ్వుతూ వెళ్లి నెత్తుటి ముద్దలై నిర్జీవంగా కనిపించడంతో ఆ కన్నవారి వేదన వర్ణనాతీతం. కొత్తపట్నం మండలం మడనూరులో వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తున్న ఒక మోటారు సైకిల్, సముద్రం వద్దకు వెళ్తున్న మరో మోటారు సైకిల్ ఈత ముక్కల సమీపంలో ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు నలుగురిలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా..మరో ఇద్దరు ఆస్పత్రిలో కన్నుమూశారు.

– ప్రధాన వార్త మెయిన్‌లో, మరిన్ని వివరాలు జిల్లా 3వ పేజీలో

నగరం.. కన్నీరు



- ఒంగోలు నగరంలో తీవ్ర తాగునీటి ఇక్కట్లు
- వారానికి ఒకమారు అరకొర నీరు
- పెరిగిన ప్రైవేట్ నీటి కొనుగోళ్లు
- కొళాయిల్లేని కాలనీలకే ట్యాంకర్ల ద్వారా సరఫరా
- ఒట్టిపోయిన బోరు బావులు
- ఇబ్బందులు పడుతున్న నగరవాసులు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ఒంగోలు నగరానికి తాగునీటి ముప్పు ముంచుకొచ్చింది. ఇది వరకు సాగర్ నీటితో నింపిన రెండు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఒట్టిపోయాయి. మరో రెండు దఫాలకు మాత్రమే ట్యాంకుల నీరు అందే అవకాశం ఉంది. గుండ్లకమ్మ నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో ఆ ఆశలు లేవు. నగర వాసులు తాగునీటి ఇక్కట్లు తీవ్రమయ్యాయి. మున్సిపల్ వాటర్ అందకపోవడంతో పేదలు సైతం తాగునీటితో

మిగతా 2వ పేజీలో ▶

రోడ్డెక్కిన డీసీసీబీ రచ్చ

- కమిషనర్ వర్సెస్ చైర్మన్
- చైర్మన్ ఈదర రాజీనామా
- కమిషనర్ వేధింపులే కారణమంటున్న చైర్మన్
- తప్పులు చేయకపోతే ఉలుకెందుకంటున్న కమిషనర్
- డీసీసీబీలో తప్పుడు లెక్కలు
- డీసీఎంఎస్‌లో అక్రమాలు
- విచారణ నివేదిక వస్తే వాస్తవాలు వెలుగులోకి

- 10లో ▶



ఈదర మోహన్

నవరత్నాలతో వైఎస్ పాలన



- అద్దంకి నవరత్నాల సభలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి
- వైఎస్సార్ సీపీ నవరత్న పథకాలపై ఇంటింటి ప్రచారం చేయాలని పిలుపు

3లో

← అద్దంకిలో బైక్‌పై ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

నగరం కన్నీరు..

▶ మొదటి పేజీ తరువాయి

పాటు వాడుక నీటినీ కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. నగరంలో 65 వేల గృహాల పరిధిలో 3 లక్షలకుపైగా జనాభా ఉంది. నిబంధనల ప్రకారం ఒక్కొక్కరికి రోజుకు 135 లీటర్ల నీటిని అందించాలి. 10 రోజుల క్రితం వరకు మూడు రోజులకొక మారు నగరపాలక సంస్థ తాగునీటిని అందించింది. రోజుకు 135 లీటర్ల చొప్పున మూడు రోజులకు మొత్తం నీటిని అందిస్తున్నామని అధికారులు చెప్పినా ఇందులో 60 శాతం నీరు కూడా ప్రజలకు అందలేదు.

అడుగంటిన ఎస్‌ఎస్ ట్యాంకులు..

నగరానికి నీరు అందించే ఎస్‌ఎస్ ట్యాంక్ -1, 2లలో సైతం నీరు అడుగంటింది. ప్రస్తుతం ఉన్న నీరు మరో రెండు దఫాలకు మాత్రమే సరిపోయే పరిస్థితి ఉంది. ఇప్పటి వరకు మూడు రోజులకొకసారి నీటిని విడుదల చేస్తుండగా ప్రస్తుతం దానిని వారానికి పెంచారు. ఈ లెక్కన ట్యాంకుల్లో ఉన్న నీరు మరో రెండు వారాలకు మాత్రమే సరిపోతుంది. మూడు రోజులకొకమారు నీరు వదిలే సమయంలో ఒకటిన్నర గంట పాటు నీటిని వదిలే అధికారులు ప్రస్తుతం అర గంట, 40 నిమిషాలకు మించి వదలటం లేదు. ఈ లెక్కన సగటున ఒక మనిషికి రోజుకు 135 లీటర్ల నీరు అందాల్సి ఉండగా ఇందులో 25 శాతం నీరు కూడా అందే పరిస్థితి లేదు. అధికారులు మాత్రం రోజుకు 70 లీటర్ల చొప్పున 5 రోజులకు ఒకమారు నీటిని ఇస్తున్నట్లు చెబుతున్నారు. నీరు వదులుతున్న అరగంటలో పట్టుమని 10 బిందెల నీరు కూడా పట్టుకునే అవకాశం లేదు. కాంప్లెక్స్, అపార్టుమెంట్ల ప్రాంతాల్లో ప్రజలు మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గతంలో గంట పాటు నీరు వస్తే డ్రమ్ముల్లో నీటిని నిల్వ చేసుకునేవారు. దీంతో నీరు సరిపోయేది. ఇప్పుడు సరిపడా నీరు రాక రెండు రోజులకే అయిపోతున్నాయి. మిగిలిన 5 రోజులకు నీటిని ప్రైవేట్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేయాల్సి వస్తోంది. డ్రమ్ము నీటిని రూ.200 మించి అమ్ముతున్నారు. ముఖ్యంగా నగరంలో చాలా ప్రాంతాల్లోని ప్రజలు మున్సిపల్ నీటిని తాగునీటిగా ఉపయోగించేవారు. ఇందిరమ్మకాలనీ, ఎన్‌టీఆర్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, పులి వెంకటరెడ్డి కాలనీ, గుర్రం జాషువా కాలనీ, వైఎస్సార్ నగర్, శ్రీరామ్ కాలనీ, బిలాల్‌నగర్, పాపాకాలనీ, కేశవ రాజుకుంట, చిన్నమల్లేశ్వర కాలనీ, కరణం బలరాం, మేడికొండ ప్రభాకర్, ఉదయం, బాలినేని భరత్‌నగర్, ఎన్‌టీఆర్ నగర్, చైతన్యనగర్‌తో పాటు 12 డివిజన్ల వాసులు పూర్తిగా మున్సిపల్ నీటిని తాగేందుకు వాడుతుండగా నగరంలోని 50 డివిజన్లలో దాదాపు 25 డివిజన్ల ప్రజలు చాలా మంది మున్సిపల్ నీటిని తాగునీటిగా వాడుతున్నారు. ప్రస్తుతం మున్సిపల్ నీరు సక్రమంగా అందకపోవడంతో వారు ప్రైవేట్ నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది.


అరకొర నీటిని అందిస్తున్న నగరపాలక సంస్థ

ప్రస్తుతం మామిడిపాలెం 2, శివాలయం సెంటర్ 1, మొత్తం మూడు బావులు, పేర్నమిట్టలో 3, రైల్వేస్టేషన్ ఉన్న 1 బోరుతో పాటు నాలుగు బోర్ల నుంచి మాత్రమే నగర పాలక సంస్థ ప్రజలకు నీటిని సరఫరా చేస్తోంది. మూడు బావుల నుంచి రోజుకు 90 ట్యాంకుల నీరు లభిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నగర పరిధిలో 34 ట్యాంకర్లు రోజుకు 6 ట్రిప్పుల చొప్పున 204 ట్రిప్పుల నీటిని సరఫరా చేస్తున్నామంటున్నారు. ప్రధానంగా కొళాయి కనెక్షన్లు లేని ఇందిరమ్మ కాలనీ, నేతాజీ కాలనీల మొదలుకొని 30 శివారు కాలనీలకు 60 నుంచి 70 ట్రిప్పుల నీరు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది 30 శాతం ప్రజలకు కూడా సరిపోవడం లేదు. వారం నుంచి ట్యాంకర్లను పెంచినట్లు చెబుతున్నా కొన్ని ప్రాంతాల్లో ఒక్కో కుటుంబానికి 2, 3 బిందెలు మాత్రమే ఇస్తున్నారు. నగరంలో మొత్తం 65 వేల కుటుంబాల్లో 60 శాతం కుటుంబాలకు గతంలో బోరు బావులున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. వీటిలో ఇప్పటికే 40 శాతం ఎండిపోయాయి. దీంతో వారు సైతం మున్సిపల్ వాటర్ మీదే ఆధారపడాల్సి వస్తోంది. నగరానికి 30 మిలియన్ లీటర్ల నీరు (3 కోట్ల లీటర్ల నీరు) అవసరం. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఎండిపోయే పక్షంలో ఇంత మోతాదులో ప్రజలకు నీరు అందించాలంటే ఒక్కో ట్యాంకర్ 4 వేల లీటర్లు అనుకున్నా రోజుకు 7,500 ట్యాంకర్ల నీరు అవసరమవుతుంది. ఇంత స్థాయిలో నీటిని సరఫరా చేయడం నగరపాలక సంస్థకు సాధ్యమయ్యే పని కాదు.

కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించాలి:

ఒంగోలు నగరానికి నీటి ఇక్కట్లు లేకుండా చేశానని పలుమార్లు ప్రకటించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో పాటు నగరపాలక ప్రత్యేకాధికారిగా ఉన్న కలెక్టర్ తక్షణం స్పందించాలి. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నగరవాసుల గొంతులు తడిపేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి.

ప్రైవేట్‌గా కొనుగోలు చేస్తున్నాం



మా కుటుంబంలో ఐదుగురం ఉన్నాం. అందరూ వివిధ ప్రైవేట్ ఉద్యోగాల నిమిత్తం ఉదయం 8 గంటలకే బయటకు వెళ్లాలి. బాడుగ ఇంట్లో ఉంటున్నాం. ఇంట్లో గ్రౌండ్ బోరు లేదు. మూడు రోజులకొకమారు నీరు వస్తున్నప్పుడు ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడు వారానికి ఒకమారు మున్సిపల్ నీరు వస్తోంది. పట్టుకున్న నీరు రెండు రోజులకే సరిపోతోంది. మిగిలిన రోజుల్లో నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. డ్రమ్ము రూ.200 పెట్టి కొంటున్నాం. అధికారులు నీటి ఇబ్బందులు తీర్చాలి.

– జడా సామ్రాట్, రామ్‌నగర్ 3వ లైను, ఒంగోలు

ప్రైవేట్ బోర్లను ఆశ్రయిస్తున్నాం..



నలుగురు కుటుంబ సభ్యులం. బాడుగ ఇంట్లో ఉన్నాం. సొంత బోరు లేదు. మున్సిపల్ నీరే దిక్కు. వారానికి ఒకసారి నీటిని కొద్దిసేపు మాత్రమే వదులుతుండటంతో తాగటానికి సరిపడే నీరు మాత్రమే పట్టుకోవాల్సి వస్తోంది. వాడుక నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. సుదూరం వెళ్లి ప్రైవేట్ బోరు వద్ద నీటిని తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉంది. ట్యాంకర్ల ద్వారా అవసరమైన నీటిని అందించాలి.

–కంచర్ల ఇందిర, గృహిణి, మిరియాలపాలెం, ఒంగోలు

వేడుకలో విషాదం!


సంఘటన స్థలంలో నుజ్జునుజ్జయిన బైకు

- ఈతముక్కల ప్రమాద మృతుల కుటుంబ సభ్యుల కన్నీరు
- రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతితో మిన్నంటిన రోదనలు
- మృతుల్లో ఇద్దరిది ఒంగోలు, మరో ఇద్దరిది కందులూరు
- రిమ్స్‌లో మృతుల బంధువులను పరామర్శించిన ఎంపీ వైవీ


రాంబాబు మృతదేహం


అశోక్..


కృష్ణమూర్తి..


పవన్‌కుమార్..

ఒంగోలు క్రైం :

కొత్తపట్నం మండలం ఈతముక్కల వద్ద ఆదివారం రెండు బైకులు ఢీకొని నలుగురు మృతి చెందడంతో మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. నలుగురూ ఆయా కుటుంబాలకు ఆధారంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితి పగవానికి కూడా రాకూడదని మృతుల బంధువులు రోదిస్తున్నారు. ఒంగోలు భాగ్యనగర్‌కు చెందిన ఇద్దరు యువకులు, టంగుటూరు మండలం కందులూరుకు చెందిన మరో ఇద్దరు యువకులు ప్రయాణిస్తున్న బైకులు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో నలుగురూ మృతి చెందారు. ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఒంగోలు భాగ్యనగర్‌కు చెందిన మృతుల్లో ఇద్దరు మేనమామ, మేనల్లుడు కావడంతో ఆ రెండు కుటుంబాల్లో విషాయ ఛాయలు అలముకున్నాయి. స్వయానా రక్త సంబంధీకులు కావటమే కాకుండా పక్కపక్క నివాస గృహాలు కూడా. భాగ్యనగర్ మూడో లైన్‌లోని స్విమ్మింగ్ పూల్ ఎదురుగా వీరిద్దరి నివాసాలు. సంఘటన స్థలంలోనే మృతి చెందిన మండపల్లి అశోక్ (20) ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (పీడీసీసీ)లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. పదో తరగతి చదువుకున్న అశోక్ రెండేళ్ల నుంచి బ్యాంక్‌లో పనిచేస్తున్నాడు. ఆ కుటుంబానికి అశోక్ ఒకే ఒక మగ సంతానం. తండ్రి హనుమంతురావు వాటర్ ట్యాంక్ పక్కన గేదెలు మేపుకుంటూ కుటుంబాన్ని ఎక్కదీశాడు. ఎదిగొచ్చిన బిడ్డ కుటుంబానికి అందివస్తాడను కుంటే రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు బలితీసుకుందని కన్నీరు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తమకు ఇక దిక్కెవరంటూ బోరుమంటున్నారు. అదే ప్రమాదంలో మృతి చెందిన భాగ్యనగర్‌కే చెందిన బత్తుల పవన్ (14) తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. తన వరుసకు మేనమామ అశోక్ ద్విచక్ర వాహనంపై సహచరుల వినాయక విగ్రహ నిమజ్జనానికి వెళ్తుంటే సరదాగా తాను వస్తానని వారి వెంట వెళ్లాడు. పవన్ తండ్రి ఒంగోలు రిమ్స్‌లో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈ ఇంట్లో కూడా పవన్ ఒక్కడే మగ సంతానం. ఆ కుటుంబం దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తోంది. తీవ్ర గాయాలపాలై ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న కుట్టుబోయిన శివశంకర్ పరిస్థితి విషమంగా ఉంది. శివశంకర్ వల్లూరులోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి లారీ క్లీనర్‌గా పనిచేస్తూ తనకు ఉన్న ముగ్గురు కుమారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరినీ చదివిస్తున్నాడు. శివశంకర్ మూడో సంతానం.

వీరిదీ అంతే..

ఇదే ప్రమాదంలో మృతి చెందిన టంగుటూరు మండలం కందులూరుకు చెందిన ఇద్దరి కుటుంబాల్లోనూ విషాదం నెలకొంది. ఆ రెండు కుటుంబాల్లోనూ వీరిద్దరే పెద్ద దిక్కు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో ఆ కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయినట్లయింది. ప్రమాద స్థలంలోనే మృతి చెందిన అల్లూరు రాంబాబు(35) కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. తండ్రి ఇటీవలే చనిపోయాడు. భార్యతో పాటు తొమ్మిదేళ్ల కుమారుడు, ఏడేళ్ల కుమార్తె ఉన్నారు. కందులూరుకే చెందిన రెండో మృతుడు బొబ్బల కృష్ణమూర్తి (25) ఇంటికి పెద్ద కుమారుడు. రెండేళ్ల క్రితం ఇంజినీరింగ్ పూర్తి చేసిన కృష్ణమూర్తి ఉద్యోగాల వేటలో నిమగ్నమై ఉన్నాడు. తండ్రి నిర్వహిస్తున్న వాటర్‌ప్లాంట్‌లో చేదోడు వాదోడుగా ఉంటూ వచ్చాడు. ఇతనికి తల్లిదండ్రులతో పాటు తమ్ముడు కూడా ఉన్నాడు.

మృతుల కుటుంబాలకు ఎంపీ వైవీ పరామర్శ


మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

రిమ్స్‌లో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆదివారం రాత్రి పరామర్శించారు. సమాచారం తెలుసుకున్న ఎంపీ.. హుటాహుటిన రిమ్స్‌కు చేరుకున్నారు. అక్కడే న్న భాగ్యనగర్ మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. కందులూరు మృతుల కుటుంబ సభ్యులను కూడా రిమ్స్‌లోనే పరామర్శించారు. మృతదేహాలను పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. ఒంగోలు టూటౌన్ సీఐ పి.దేవప్రభాకర్‌తో ప్రమాదం జరిగిన తీరును ఎంపీ అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు వెన్నా హనుమారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, రమణారెడ్డి, చుండూరి రవి ఉన్నారు.

లారీల మధ్యలో చిక్కుకుని క్లీనర్ మృతి



నాగులుప్పలపాడు : రెండు లారీల మధ్య చిక్కుకుని హర్యానాకు చెందిన క్లీనర్ మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం తెల్లవారు జామున జరిగింది. ఎస్ఐ అజయ్‌బాబు కథనం ప్రకారం.. హర్యానాకు చెందిన లారీ ఉప్పుగుండూరులోని ఓ శనగల గోడౌన్ వద్ద శనగలు లోడు చేసుకొని వెళ్లేందుకు సిద్ధమైంది. క్లీనర్ బిలాల్ లారీ అద్దాలు నీటితో శుభ్రం చేస్తుండగా అదే గోడౌన్ వద్దకు నెల్లూరు చెందిన లారీ శనగలు లోడింగ్‌కు వచ్చింది. ఈ క్రమంలో లారీ వెనకకు రివర్సు చేస్తుండగా ఆగి ఉన్న లారీని గమనించక వేగంగా వచ్చి ఢీకొట్టింది. లారీని శుభ్రం చేస్తున్న బిలాల్ రెండు లారీల మధ్యలో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని ఒంగోలు శివారులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఒంగోలు క్రైం : నగరంలోని జయ ప్రకాష్ కాలనీలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడికి సుమారు 53 నుంచి 58 ఏళ్లలోపు వయసు ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న తాలూకా ఎస్ఐ ఎన్ సీ ప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి పరిసరాలు పరిశీలించారు. అక్కడ ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు తాలూకా సీఐ 94406 27122, తన నంబర్ 94410 12974కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

నవరత్నాలతో వైఎస్ పాలన

- అద్దంకి నవరత్నాల సభలో ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి
- తప్పుడు హామీలతో సీఎం ప్రజలను మోసగించాడని ధ్వజం
- నవరత్నాలపై ఇంటింటి ప్రచారం చేయాలని పిలుపు


సభలో మాట్లాడుతున్న ఎంపీ వైవీ, వేదికపై నాయకులు

అద్దంకి : రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ పాలన కాలవాలంటే వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలతోనే సాధ్యమని ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీనివాస ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన నవరత్నాల సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే నెల 11వ తేదీ నుంచి వైఎస్సార్ గుర్తుగా జగనన్నకు తోడుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి గడపగడపకు నవరత్నాల పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. 2014 ఎన్నికల్లో వందలకొద్దీ హామీలిచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు అవి అమలు చేయకుండా ఏ విధంగా ప్రజలను మోసం చేశాడో ప్రజలకు తెలియజేయాలన్నారు. కేవలం జగన్ వస్తున్నాడని సరిపెటకుండా ఆయన అధికారంలోకి వస్తే ఏ విధంగా మేలు జరుగుతుందో ప్రజలకు వివరించాలని సూచించారు. ఆ తర్వాత జగన్ ప్రకటించిన నవరత్నాల పథకాల గురించి ఎంపీ వివరించారు. మొదటిది రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.50 వేల పెట్టుబడి నిధి అందుతుందన్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి వైపరీత్యాలకు నష్టం జరిగితే ఐదెకరాల లోపు రైతులను ఆదుకునేందుకు రూ.20 వేల కోట్ల కేటాయింపుతో 67 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. డ్వాక్రా మహిళల రుణమాఫీ పథకం, మూడోది అవ్వాతాతలకు రూ.2 వేల పింఛన్, నాలుగోది పిల్లల చదువు కోసం అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి ఇంట్లో ఇద్దరు పిల్లల చదువు కోసం నగదు, పేదల ప్రజల కోసం 25 లక్షల ఇళ్లు, ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా 20 నిమిషాల్లోనే 108 రాక, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు, జలయజ్ఞం ప్రాజెక్టుల పూర్తి, అంచెలంచెలుగా మద్యపాన నిషేధం చేస్తారని చెప్పారు. కొరిశపాడు ఎత్తిపోతల పథకం రైతులకు సరైన నష్టపరిహారం అందజేసేలా కృషి చేసి ఆ పథకాన్ని పూర్తి చేయిస్తామని చెప్పారు. రాబోయో ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా డాక్టర్ బాచిన చెంచుగరటయ్యే పోటీ చేస్తారని, ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ వైవీ కోరారు.

సీఎం అవినీతిని ఎండగట్టాలి : గరటయ్య

సీఎం అవినీతిని ఎండగట్టాలని వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బాచిన చెంచుగరటయ్య విజ్ఞప్తి చేశారు. అద్దంకి శాసనభ్యునిగా గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన వ్యక్తి ఏనాడైనా పెండింగ్ ప్రాజెక్టుల గురించి పట్టించుకున్నాడా.. అని పరోక్షంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను ప్రశ్నించారు. యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని ప్రారంభించి 8 ఏళ్లు గడుస్తున్నా ఇంకా ఎందుకు పూర్తి కాలేదని శాసనసభ్యుడిని గరటయ్య ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి చుండూరి రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జజ్జర ఆనందరావు, బాపట్ల పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వరికూటి అమృతపాణి, నాయకులు వై.వెంకటేశ్వరరావు, రమణారెడ్డి, వంపుగడి శ్రీనివాసరావు, బాచిన కృష్ణచైతన్య, ప్రసాద్, అట్లా చిన్న వెంకటరెడ్డి, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

ఒంగోలు నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల వివరాలు...

సర్వీస్ నంబర్	డిపో	బస్సు	నుంచి	వరకు	సమయం
తిరుపతికి...					
5121	గుంటూరు1	సూపర్‌లగ్జరి	గుంటూరు1	తిరుపతి	0.00
5127	పొన్నూరు	సూపర్‌లగ్జరి	పొన్నూరు	తిరుపతి	0.25
3876	విజయవాడ	గరుడ	విజయవాడ	తిరుపతి	1.00
2645	కాకినాడ	సూపర్‌లగ్జరి	కాకినాడ	తిరుపతి	1.05
3659	విజయవాడ	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	1.15
3710	ఆటోనగర్	డీలక్స్	ఆటోనగర్	తిరుపతి	1.15
5407	తిరుపతి	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	1.30
3999	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	20.05
3481	మధువాడ	సూపర్‌లగ్జరి	విశాఖపట్నం	తిరుపతి	2.15
2621	కాకినాడ	సూపర్‌లగ్జరి	కాకినాడ	తిరుపతి	4.00
	కుప్పం	సూపర్‌లగ్జరి	విజయవాడ	కుప్పం	7.45
3676	విజయవాడ	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	8.45
9232	మార్కాపురం	డీలక్స్	మార్కాపురం	తిరుపతి	9.15
3661	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	10.10
3675	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	10.50
3663	గవర్నర్‌పేట 2	ఎక్స్‌ప్రెస్	విజయవాడ	తిరుపతి	10.55
3868	విద్యాధరపురం	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	12.00
3708	మచిలీపట్నం	సూపర్‌లగ్జరి	మచిలీపట్నం	తిరుపతి	12.45
3725	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	12.50
3924	విద్యాధరపురం	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	13.15
3898	విద్యాధరపురం	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	14.45
3980	అవనిగడ్డ	సూపర్‌లగ్జరి	అవనిగడ్డ	తిరుపతి	15.45
5363	కుప్పం	సూపర్‌లగ్జరి	విజయవాడ	కుప్పం	18.00
3867	గవర్నర్‌పేట 2	ఎక్స్‌ప్రెస్	విజయవాడ	తిరుపతి	18.00
3706	ఆటోనగర్	డీలక్స్	ఆటోనగర్	తిరుపతి	20.10
4607	వినుకొండ	సూపర్‌లగ్జరి	వినుకొండ	తిరుపతి	20.30
3669	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	21.05
3587	మచిలీపట్నం	సూపర్‌లగ్జరి	మచిలీపట్నం	తిరుపతి	21.30
4124	గుంటూరు 1	సూపర్‌లగ్జరి	గుంటూరు 1	తిరుపతి	22.00
9234	మార్కాపురం	డీలక్స్	మార్కాపురం	తిరుపతి	22.00
3671	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	23.05
3955	గుడివాడ	సూపర్‌లగ్జరి	గుడివాడ	తిరుపతి	23.10
3655	విద్యాధరపురం	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	23.20
శ్రీశైలంకు...					
45000	అద్దంకి	ఎక్స్‌ప్రెస్	అద్దంకి	శ్రీశైలం	6.15
5853	చీరాల	ఎక్స్‌ప్రెస్	చీరాల	శ్రీశైలం	7.15
5852	చీరాల	ఎక్స్‌ప్రెస్	చీరాల	శ్రీశైలం	7.45
5931	అద్దంకి	ఎక్స్‌ప్రెస్	అద్దంకి	శ్రీశైలం	8.30
48001	అద్దంకి	ఎక్స్‌ప్రెస్	అద్దంకి	శ్రీశైలం	9.00
9225	అద్దంకి	ఎక్స్‌ప్రెస్	అద్దంకి	శ్రీశైలం	13.45
46676	వెంకటగిరి	డీలక్స్	వెంకటగిరి	శ్రీశైలం	15.15
5142	వెంకటగిరి	ఎక్స్‌ప్రెస్	వెంకటగిరి	శ్రీశైలం	01.15
5124	వెంకటగిరి	సూపర్‌లగ్జరి	వెంకటగిరి	శ్రీశైలం	01.30
5152	వెంకటగిరి	సూపర్‌లగ్జరి	వెంకటగిరి	శ్రీశైలం	02.15
	వెంకటగిరి	ఎక్స్‌ప్రెస్	వెంకటగిరి	శ్రీశైలం	18.25
పులివెందులకు...					
6141	పులివెందుల	సూపర్‌లగ్జరి	విజయవాడ	కదిరి	22.30
6146	పులివెందుల	డీలక్స్	ఒంగోలు	పులివెందుల	21.30
పుట్టపర్తి, అనంతపురంకు...					
6927	పుటపర్తి	సూపర్‌లగ్జరి	ఒంగోలు	పుటపర్తి	15.00
6684	అనంతపురం	సూపర్‌లగ్జరి	ఒంగోలు	అనంతపురం	16.00
6901	పుటపర్తి	ఎక్స్‌ప్రెస్	ఒంగోలు	పుటపర్తి	16.30
6688	అనంతపురం	సూపర్‌లగ్జరి	ఒంగోలు	అనంతపురం	18.00
	జమ్మలమడుగు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	జమ్మలమడుగు	09.30

కళా సంస్థలు

ఎన్‌టీఆర్ కళాపరిషత్	–	98489 10111
శ్రీ కళా ప్రకాశం	–	94412 92291
ఎన్‌టీఆర్ కల్చరల్ అసోసియేషన్	–	90004 25811
ఆంధ్రనాటక కళాసమితి	–	93475 05277
అభినయ	–	94402 42244
స్పందన థియేటర్స్	–	98498 98800
అభ్యుదయ కళాసమితి	–	81432 67539
జనచైతన్య	–	96034 49600
నాట్యావధాన కళాపీఠం	–	99089 56555
కాత్యాయనీ నాట్య మండలి	–	99121 17372
యవనిక	–	95022 52901
పండు క్రియేషన్స్	–	95737 36675
సావిత్రి నాటక కళాపరిషత్	–	98662 03795
చైతన్య కళాభారతి	–	93904 22024

నృత్య శిక్షణ సంస్థలు

శ్రీ నళినీప్రియ కూచిపూడి నృత్యనికేతన్	–	99892 44417
త్యాగరాజ దత్తసాయి లలిత కళా క్షేత్రం	–	86886 65025
విజయ్ డాన్స్ అకాడమీ	–	98483 92979

కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్

ఏపీటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్–	235098
క్యాట్ సెంటర్–	08592–310052, 9441010582
కంప్యూటర్ కేర్ సెంటర్–	235714
సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఇంటిగ్రేటెడ్–	233802
బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్–	234831, 230831, 227831, 233412
ఐ.ఎస్.టి. కంప్యూటర్ ఎడ్యుకేషన్–	280177
నెట్‌లాజిక్–	282588
అమూల్య ఇన్ఫోటెక్–	08592–224422, 98483 50379

ధ్యాన లేదా యోగా కేంద్రాలు

1. యూనియన్‌బ్యాంక్ పక్కన, గాంధీరోడ్డు, ఒంగోలు(భారత్ స్వాభిమాన్ పతంజలి యోగా పీఠం ట్రస్టు)
2. హఠయోగా శిక్షణా కేంద్రం, నెల్లూరు బస్టాండు, ఒంగోలు
3. భీమయ్య గురూజీ యోగాసెంటర్, ఒంగోలు, (ఆదివారం మినహా అన్ని రోజులు), ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6.30గంటలకు, కాంటాక్ట్ నెంబర్– 9394777647
4. యోగా మిత్ర మండలి, బైపాస్‌రోడ్డు, ఒంగోలు. ప్రతిరోజూ ఉదయం 6గంటలనుంచి 9గంటలవరకు– కాంటాక్ట్ నెంబర్ 9951136984.
5. శ్రీసత్యసాయియోగా ట్రెనింగ్ సెంటర్, ఒంగోలు
6. క్రియాయోగా శిక్షణా కేంద్రం.కాంటాక్ట్ నెంబర్– రాంబాబు– 09849107872

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

ప్రకాశం వాతావరణం


గరిష్టం : 31.1° | కనిష్టం : 26.6°

నేడు : గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేడిగా ఉంటుంది. గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 27 డిగ్రీలు.

రేపు : గాలులు వీయవచ్చు. ఉదయం కాస్త వేడిగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

బుధవారం : స్వల్పంగా చిరుజల్లులు పడవచ్చు. బలమైన గాలులు వీస్తాయి. ఉదయం వేడిగా ఉంటుంది. గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

తిరుమల సమాచారం




తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సేవలు		
సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



సండే..సందడి

హ్యాపీ సండేలో చిన్నారుల కేరింత

1: డ్యాన్సులు చేస్తున్న చిన్నారులు
2: స్కిప్పింగ్ ఆడుతున్న బాలికలు
3: వైకుంఠపాళి ఆడుతున్న చిన్నారులు
4: చిన్నారులు ప్రశంసా పత్రాలు అందచేస్తున్న మున్సిపల్ ఇంజినీర్









నగరపాలక సంస్థ పరిధిలో పెళ్లూరులో నిర్వహించిన హ్యాపీ సండేలో చిన్నారులు కేరింతలు కొట్టారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పలు ఆటల్లో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ఏర్పాటు చేసిన వేదికపై డ్యాన్సులు చేసి అలరించారు. పాల్గొన్న చిన్నారులకు నగరపాలక సంస్థ ప్రోత్సాహకంగా ప్రశంసా పత్రాలను అందచేసింది. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ డి. సుందరరామిరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ మోహనరావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

-ఒంగోలు అర్బన్

30న హ్యాండ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

ఒంగోలు: ఈ నెల 30న స్థానిక డీఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో హ్యాండ్ బాల్ సబ్‌జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక జరుగుతుందని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జె.కోటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎంపిక ఉంటుందని, ఆసక్తిగల క్రీడాకారులు తమ వెంట వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో పీఈటీ కె.వెంకటేశ్వర్లు వద్ద రిపోర్టుచేయాలన్నారు. ఎంపికైన క్రీడా జట్లు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో కృష్ణా జిల్లా విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.

ఏడు ప్రాంతాల్లో వర్షాలు

ఒంగోలు టౌన్ : జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. ఏడు ప్రాంతాల్లో ఆదివారం నమోదైన వర్షపాతం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. గిద్దలూరు 13.8, రాచర్ల 9.2, అర్ధవీడు 4.0, కొమరోలు 2.8, గుడ్లూరు 2.2, నాగులుప్పలపాడు 2.0, బేస్తవారిపేటలో 2.0మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107మిల్లీమీటర్ల సగటు వర్షానికి గాను ఇప్పటివరకు 170.5 మిల్లీమీటర్లు నమోదైంది.

నెలాఖరు లోగా ఎఫ్ఏ -2 పరీక్షలు పూర్తిచేయాలి

ఒంగోలు: జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలు ఫార్మేటివ్–2 పరీక్షలను నెలాఖరు లోగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. సమ్మేటివ్–1 పరీక్షలు ముందుగా నిర్ణయించిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం దసరా సెలవులకు ముందు ఉంటాయని, ఈ పరీక్షలకు ఆగస్టు వరకు జరిగిన సిలబస్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రశ్నాపత్రాల తయారీ ఉంటుందన్నారు. అదే విధంగా ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలు డీసీఈబీ కార్యాలయానికి చెల్లించాల్సిన కాంట్రిబ్యూషన్‌ను ఈనెల 31వ తేదీలోగా చెల్లించాలని, లేకుంటే అపరాధ రుసుం కూడా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మూడున్నరేళ్లలో ఒక్క ఇళ్లయినా కట్టించారా..?

ఒంగోలు టౌన్: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లయినా ఇంత వరకు ఒక్క ఇళ్లు కట్టించలేదని ఇళ్ల స్థలాల సాధన కమిటీ కన్వీనర్ జి. రమేష్ విమర్శించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం జరిగిన ఇళ్ల స్థలాల సాధన కమిటీ సదస్సులో ఆయన మాట్లాడారు. ఒంగోలు నగరంలోని పేదలు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాల కోసం అనేకమార్లు అధికారపార్టీ శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్‌రావును కలిసి వేడుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. అందరికీ ఇళ్లు పథకంలో ఇళ్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం తప్పితే ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. 2016–2017 సంవత్సరానికి మంజూరైన రెండు వేల ఇళ్లల్లో ఇప్పటికీ లబ్ధిదారులను ఎంపిక చేయలేదంటే పేదలపట్ల ప్రభుత్వ వైఖరి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సీపీఎం నగర కార్యదర్శి జీవీ కొండారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇళ్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. స్థల సేకణ కోసం నిధులు కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సదస్సులో సీపీఎం నగర నాయకులు అత్తంటి శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, ఎస్‌డీ హుస్సేన్, శ్రీరామ శ్రీనివాసులు, కె. శ్రీనివాసులు, భాను, సలోమాను, రమేష్ పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించాలి

ఒంగోలు: ఎంఈఓ, డైట్, జూనియర్ లెక్చరర్లుగా స్కూల్ అసిస్టెంట్లకు మాత్రమే పదోన్నతులు కల్పిస్తూ సర్వీసు రూల్స్ రూపొందించాలని స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జీఎస్ఆర్ సాయి విజ్ఞప్తిచేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం జరిగిన స్కూలు అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ శరత్‌బాబు మాట్లాడతూ అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలకు స్కూలు అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక ఉప విద్యాశాఖ అధికారి, మండలానికి ఇద్దరు ఎంఈఓలు, యూపీ స్కూలుకు హెచ్ఎం పోస్టు, ప్రతి మండలంలో జూనియర్ కాలేజీ ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. జిల్లా అధ్యక్షుడు చింతల సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా పరిషత్ యాజమాన్యాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రమే ఉమ్మడి సర్వీసు రూల్స్ వర్తింపజేయాలని పేర్కొన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకోరుతూ సెప్టెంబర్ 1న జరగనున్న మిలీనియం మార్చ్‌కు సంఘీభావం ప్రకటించారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ రమణకుమార్, రాష్ట్ర కార్యదర్శి బి.తిరుపతి, జిల్లా నాయకులు సీహెచ్ సుబ్బారావు, వాసుదేవమూర్తి, ప్రసాద్, నారాయణరావు, శేషగిరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చింతల సుబ్బారావు

29న తెలుగుభాషా దినోత్సవం

ఒంగోలు కల్చరల్: స్థానిక నారాయణ పబ్లిక్ స్కూలులో ఈ నెల 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా రచయితల సమాఖ్య నిర్వాహకులు ఆదివారం తెలిపారు. పలువురిని గిడుగు సాహిత్య పురస్కారాలతో సత్కరించడంతో పాటు వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. భాషాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సచ్‌దేవ్ మృతి పట్ల సంతాపం

ఒంగోలు టౌన్: ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి డీఎల్ సచ్‌దేవ్ మృతిపట్ల ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎస్‌కే మస్తాన్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

సచ్‌దేవ్ మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయడంలో, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడంలో అనేక పోరాటాలు సాగించారన్నారు.

నల్లమల ఘాట్‌లో ట్రాఫిక్ అంతరాయం

- చెట్టు కింద పడటంతో భారీగా నిలిచిన వాహనాలు
- ఆరు గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్

గిద్దలూరు రూరల్: దిగువమెట్ట నల్లమల ఘాట్ రోడ్డులో ఆదివారం వేకువజామున చెట్టు కింద పడటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నంద్యాల నుంచి గిద్దలూరు వైపుగా వస్తున్న వాహనాలు రోడ్డుపై పెద్ద ఎత్తున నిలవడంతో రాకపోకలు స్తంభించి వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ కె.మల్లికార్జున సంఘటనా స్థలానికి చేరుకొని ప్రొక్లయిన్‌తో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో ఆరు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి.

ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్‌ఐఓఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు: ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రైవేటు మేనేజ్‌మెంట్, ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఎన్‌ఐఓఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫార్మా–2లో వీరు దరఖాస్తు చేసుకోవాలని, ఈ మేరకు వారంతా రిజిస్టర్ చేసుకునేందుకు వీలుగా ఉప విద్యాశాఖ అధికారులు కృషిచేయాలని సూచించారు.

నేడు జిల్లా స్థాయి ఖోఖో జట్ల ఎంపిక

కనిగిరి

జిల్లా స్థాయి స్త్రీ, పురుషుల ఖో ఖో జట్ల ఎంపిక పంగులూరులో జరుగుతుందని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి. కాశీవిశ్వనాథరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన చెంచుగరటయ్య కళాశాలలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారని చెప్పారు.

రవితేజం

- ప్రిపరేషన్ మొదలు పెట్టిన ఏడాదిన్నరకే నాలుగు ఉద్యోగాలకు ఎంపిక
- ప్రస్తుతం ఏపీజీబీ డోన్‌లో అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ ఉద్యోగం
- ఆన్‌లైన్ టెస్ట్‌లతో ఎంతో ఉపయోగం
- రోజుకు 13 గంటలు చదవాలంటున్న రవితేజ

బేస్తవారిపేట పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు కె.వై.వి. రమణయ్య, ప్రమీల దంపతుల కుమారుడు కె.వి.ఎస్. రవితేజ ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. ఒక ప్రణాళిక బద్ధంగా ఇష్టంగా చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని రవితేజ చెబుతున్నాడు.



బేస్తవారిపేట:

ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే చాలా కష్టం. అయితే ఓ క్రమ పద్ధతిలో చదివి ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించాడో రవితేజ మాటల్లోనే..

మొదటి ఏడాదిలో ఆన్‌లైన్ పరీక్షలపై అవగాహన లేదు. తర్వాత రోజుకు ప్రిలిమ్స్ 5–6, మెయిన్స్‌కు 2–3 ఆన్‌లైన్ టెస్ట్‌లు రాయడం మొదలు పెట్టాను. గ్రేడ్‌యూపి, టెక్ట్‌బుక్, ఓలీవ్ బోర్డ్, కేరీర్ పవర్(అడ్డా24/7), మహేంద్రాస్, జీఓవీజాబ్‌అడ్డా.కామ్, యువమ్ ఆన్‌లైన్ టెస్ట్.కామ్ ఆన్‌లైన్‌లో ప్రాక్టీస్ చేశాను. వీటిలో గ్రేడ్‌యూపి, మహేంద్రాస్ ఆన్‌లైన్ టెస్ట్‌లు చాలా బాగుంటాయి. తార్కికంగా ఆలోచించే, ప్రశ్నలు సింపుల్‌గా ఉన్నట్లు అనిపిస్తాయి కానీ చాలా లాజిక్‌గా ఉంటాయి. మొదటి ఐదు వెబ్‌సైట్‌లు పెయిడ్ ఆన్‌లైన్ టెస్ట్‌లు, మిగిలిన రెండు వెబ్‌సైట్లలో ఉచితంగా ప్రాక్టీస్ చేసుకోవచ్చు.

నాలుగు ఉద్యోగాలకు ఎంపిక

బీటెక్ పూర్తి చేసిన తర్వాత 2015 నుంచి బ్యాంక్ కోచింగ్ తీసుకున్నాను. ఒక నెల రోజులు నంద్యాలలో ఇంగ్లీషు కోచింగ్ తీసుకున్నాను. హైదరాబాద్‌లోని మహేంద్రాస్ ఇనిస్టిట్యూట్‌లో మూడు నెలలు బ్యాంక్ కోచింగ్ తీసుకున్నాను. మొదటి ఏడాదిలో ఎస్‌బీఐలో, ఐబీపీఎస్‌లో పీఓ ఉద్యోగం 2 మార్కుల్లో మిస్ అయింది. పట్టుదలతో చదవడంతో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లో జూనియర్ సూపరింటెండెంట్‌గా, ఐబీపీఎస్ ఆర్‌ఆర్‌బీ పీఓ(ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్), ఐబీపీఎస్ ఆర్ఆర్‌బీ క్లర్క్, ఐబీపీఎస్ క్లర్క్ సిండికేట్ బ్యాంక్ ఉద్యోగాలు వచ్చాయి. నాలుగు ఉద్యోగాలు వచ్చినప్పటికి కర్నూల్ జిల్లా డోన్, చిట్యాలలో ఏపీజీబీ అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్‌గా చేరడం జరిగింది.

జీకే కోసం

జీకేటుడే.కామ్, ఐబీపీఎస్.కామ్, ఎఫైర్స్ క్లౌడ్.కామ్ వెబ్‌సైట్లు జీకేకు చాలా బాగా ఉపయోగపడతాయి. ఫిక్స్‌డ్ జీకే, కరెంట్ ఎఫైర్స్ వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారం ఉంటుంది. ఎప్పటికప్పుడు ఓ సమయాన్ని కేటాయించుకుని చదువుకుంటూ ఉండాలి.

విద్యా సమాచారం

పదో తరగతి బేస్తవారిపేటలోని విజ్ఞాన్ హైస్కూల్ 79.5, ఇంటర్మీడియట్ విజయవాడలోని నాగార్జున జూనియర్ కళాశాల 85.4 శాతం, బీటెక్ ఒంగోలు రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ 65.89 శాతం వచ్చాయి.

రోజుకు 13–15 గంటలు

రోజుకు 13–15 గంటలు కష్టపడి చదివా. రెండేళ్ల పాటు చదువుతున్న ఉద్యోగం రాలేదనే నెగటీవ్ ఆలోచనలు లేకుండ కనీసం 2–3 ఏళ్లు చదివితే విజయం సాధించే అవకాశం ఉంటుంది. ఉద్యోగం కోసం పోరాటం చేసేటప్పుడు చుట్టు పక్కలవారి, స్నేహితుల సలహాలు తీసుకోకూడదు. బ్యాంక్ ఉద్యోగం రావడంలేదు, ప్రైవేట్ కంపెనీ జాబ్ చూసుకుందామంటూ పక్కదారిపట్టే అవకాశముంటుంది.



తల్లిదండ్రులతో రవితేజ

క్రీడాకారులకు గెలుపోటములు సహజం



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఈదర



చిత్తూరు జిల్లా బాలుర విజేతకు కప్ అందజేస్తున్న జెడ్పీ చైర్మన్

జెడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

నాగులుప్పలపాడు: క్రీడాకారులకు గెలుపు, ఓటమిలు సహజమని ఈ క్రీడల్లో పాల్గొనడం ద్వారానే గొప్ప అనుభూతి పొందుతారని ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. మండలంలోని ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం లీలావతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ట్రస్ట్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. క్రీడాకారులు శారీరక దారుఢ్యంగా ఉన్నప్పుడే క్రీడల్లో రాణించగలుగుతారన్నారు. ట్రస్ట్ చైర్మన్ లీలావతి మాట్లాడుతూ భవిష్యత్‌లో క్రీడలకు మరింత సహకారం అందించనున్నట్లు తెలిపారు. తొలుత చిత్తూరు, పశ్చిమ గోదావరి జట్ల జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకున్న తరువాత బాల్ సర్వీస్‌తో పోటీలను ఈదర ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అండర్–21 బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో చిత్తూరు, ద్వితీయ స్థానంలో పశ్చిమ గోదావరి, తృతీయ స్థానంలో విజయనగరం, అండర్–21 బాలికల విభాగంలో పశ్చిమ గోదావరి, చిత్తూరు, ప్రకాశం జిల్లాల క్రీడాకారులు వరుస మూడు స్థానాలలో నిలిచారు. అండర్–14 బాలుర విభాగంలో విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జట్లు వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. అండర్–14 బాలికల విభాగంలో చిత్తూరు, అనంతపురం, పశ్చిమ గోదావరి జట్లు వరుస మూడు స్థానాల్లో నిలిచాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి అత్తంటి ఏషయ్య కుమార్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డేవిడ్, కార్యదర్శి సాంబశివరావు, నాగులుప్పలపాడు ఎస్సై అజయ్‌బాబు, ఉప్పుగుండూరు, ఒమ్మెవరం గ్రామాల సర్పంచ్‌లు మసిముక్కు పెద్దబ్బాయి, అత్తంటి సులోచన, ఎంపీటీసీ నల్లూరి దానియేలు, పీడీసీసీ బ్యాంక్ జిల్లా మాజీ డైరెక్టర్ పాలపర్తి సుభాస్కరరావు, మున్నంగి వెంకట్రావు, సాదినేని జగన్మోహన్ రావు, పాలపర్తి రత్నాకర్ తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు

ఒంగోలు కల్చరల్: బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక శుభప్రద కమ్యూనిటీ హాలులో ఆదివారం బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. 79 మంది బ్రాహ్మణ విద్యార్థులకు గాయత్రీ విద్యా పథకం ద్వారా రూ. 1.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షుడు సి.వి.ఎల్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థులకు సేవా సమితి ద్వారా కొన్నేళ్లుగా ఉపకార వేతనాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సేవాసమితి ప్రధాన కార్యదర్శి ధేనువుకొండ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు ఎం.వి. కృపాసాగర్, కోశాధికారి మునిపల్లె వెంకట సుబ్రహ్మణ్య శర్మ, మహంకాళి వెంకట శేషయ్య, మద్దులూరి హరి తదితరులు పాల్గొన్నారు. మునిపల్లె సాయి చైతన్య గాయత్రీ పథకం నిమిత్తం సేవాసమితికి రూ. 10 వేలను అందజేశారు.

స్కూల్ గేమ్స్‌కు అదనపు నిధులు

- ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రామాంజనేయులు
- వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ప్రకటన



సమీక్షిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు కరిముల్లా

ఒంగోలు: జిల్లాలోని స్కూల్ గేమ్స్ నిర్వహణకు అదనపు నిధులు కేటాయిస్తున్నట్లు ఏస్‌జీఎఫ్ సెక్రటరీ రామాంజనేయులు తెలిపారు. స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ సమావేశం అనంతరం జిల్లాలోని స్కూల్ గేమ్స్ క్రీడలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1.8 కోట్ల ఎస్‌జీఎఫ్ నిధులు కేటాయిస్తున్నామని, అయితే ఈ ఏడాది అదనంగా మరో రూ. రెండు కోట్లు విడుదల చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందని పేర్కొన్నారు. ఆ నిధులు విడుదలైతే ప్రతి డివిజన్ పోటీలకు రూ. 20 నుంచి రూ. 30 వేలు అందే అవకాశం ఉందన్నారు. స్కూల్ కిట్ పేరిట మరో రూ. రెండు లక్షలు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలు అక్టోబర్ 14, నవంబర్ 10, డిసెంబర్ 9న జరగనున్నాయని తెలిపారు. పోటీలకు జాతీయ స్థాయిలో మొత్తం 148 క్రీడాంశాలు ఉండగా మన రాష్ట్రం నుంచి కేవలం 30 మాత్రమే ఏటా వెళ్తున్నాయని, ఈ ఏడాది మరో మూడు పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందన్నారు. టెన్నికాయిట్, బేస్‌బాల్, త్రోబాల్‌లు నూతన క్రీడాంశాల జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఎస్‌జిఎఫ్ అండర్ –17 ఖోఖో బాలబాలికల టోర్నమెంట్ నిర్వహణకు ఆమోదం లభించిందని, త్వరలోనే తేదీ, వేదికలను కూడా జిల్లా విద్యాశాఖ అదికారితో చర్చించి ఖరారు చేయనున్నట్లు తెలిపారు.

తొమ్మిది మందితో నూతన కార్యవర్గం ప్రకటన

వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరిముల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని క్రీడా జోన్ల అధ్యక్ష, కార్యదర్శులతో ఆయన సమీక్షించారు. ఇటీవల వ్యాయామ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జయ సింహారెడ్డి, కుర్రా భాస్కర్‌రావులు రిటైర్డ్ కావడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మొత్తం తొమ్మిది మందితో కో–ఆర్డినేషన్ కమిటీని ప్రకటించారు. వారిలో కె.రామాంజనేయులు, వి.ప్రభాకర్, సి.హెచ్.రామకృష్ణారావు, బి.వెంకట్రావు, కె.వేణు, చిరంజీవిరెడ్డి, సుందరరామిరెడ్డి, శౌరిరెడ్డి, ఎం.వెంకట్రావులను ఉంచేందుకు అందరినుంచి ఆమోదం లభించింది. రెండు మూడు వారాల్లోనే మరోమారు సమీక్షించుకొని ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎంపికచేసుకోవాలా లేక ఎన్నికలు ఏర్పాటుచేసుకుందామా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాలని కో– ఆర్డినేషన్ కమిటీకి సూచించారు. సమావేశంలో వ్యాయామ విద్య మూడు జిల్లాల కోఆర్డినేటర్ ఎన్‌టి ప్రసాద్, ఎస్‌జిఎఫ్ అసిస్టెంట్ సెక్రేటరీ వంశీ, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.రామాంజనేయులు, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శై.శీనయ్య, ఒంగోలు జోన్ అధ్యక్ష, కార్యదర్శులు సోమినేని సురేష్‌బాబు, ప్రభాకర్‌తోపాటు మిగిలిన క్రీడాజోన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

సారా హుషార్!



- సీఎస్ పురం మండలం వి.బైలు మహిళల ఆందోళన
- అటవీ ప్రాంతంలో జోరుగా నాటుసారా విక్రయం
- బైకులపై బిందెలతో తెచ్చి ఊరూరా తిరుగుతూ అమ్మకం
- బెల్ట్‌షాపులపై నిఘా ఉంచడంతో ఊపందుకున్న వ్యాపారం
- మారుమూల పల్లెలపై కొరవడిన ఎక్సైజ్ పోలీసుల నిఘా

పల్లెలో నాటుసారా తయారీ జడలు విప్పుతోంది. బెల్ట్‌షాపులను ప్రభుత్వం నియంత్రిస్తుండటంతో నాటుసారాకు డిమాండ్ పెరిగింది. అటవీ సమీప గ్రామాల్లో నాటుసారా యథేచ్ఛగా తయారు చేస్తున్నారు. సారాతో నింపిన ప్లాస్టిక్ బిందెలు బైకులపై ఉంచి వ్యాపారులు ఊరూరా తిరిగి సారా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సారాపై నిఘా ఉంచాల్సిన ఎక్సైజ్ శాఖ బెల్ట్‌షాపుల నియంత్రణపై మాత్రమే దృష్టి సారిస్తూ సారా నియంత్రణ కోసం చర్యలు తీసుకోవడం లేదు. పల్లెల్లో నాటుసారా తాగి కొందరు ప్రాణాల మేదకు తెచ్చుకున్న ఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. సీఎస్ పురం మండలం వి.బైలు సమీప అటవీ ప్రాంతంలో సారా జోరుగా తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది.

– వి.బైలు (సీఎస్‌పురం)

జిల్లాలోని వి.బైలుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నాటుసారా విక్రయం జోరందుకుంది. అటవీ ప్రాంతమైన వి.బైలులో నాటుసారా అమ్మకాలు యద్ధేచ్ఛగా సాగుతున్నాయి. ఇదే పంచాయతీలోని మైలుచర్ల అటవీ ప్రాంతంలో నాటుసారా తయారు చేసి మండలంలోని పలు గ్రామాల్లో విక్రయిస్తున్నారు. నాటుసారాను గతంలో చాటుమాటుగా అమ్మేవారు. ప్రస్తుతం ప్రభుత్వం బెల్ట్‌షాపులు రద్దు చేయడంతో సారాకు డిమాండ్ పెరిగింది. దీనికితోడు ఎక్సైజ్‌శాఖ అధికారులు, పోలీసులు గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదు. బైకులపై ప్లాస్టిక్ బిందెలతో సారా తీసుకొచ్చి గ్రామాల్లో తిరుగుతూ విక్రయిస్తూ అక్రమార్కులు అందినకాడికి దండుకుంటున్నారు.

తెలిసినా తెలియనట్లే

గతంలో నాటుసారా తాగి అనేక మంది మృతి చెందారు. దీంతో స్థానిక మహిళలు ఉద్యమం చేసి అప్పట్లో సారా అమ్మకాలను అడ్డుకున్నారు. వ్యాపారులు కూడా తాత్కాలికంగా సారా విక్రయాన్ని నిలుపుదల చేశారు. ఇటీవల నుంచి వ్యాపారులు తిరిగి విచ్చలవిడిగా సారా అమ్మకాలు సాగిస్తున్నారు. ఇంట్లో భర్త, కుమారులు అంతా సారాకు బానిసలవుతున్నారని మహిళలు ఆందోళన చెందుతున్నారు. గతంలో జరిగిన ఘటనలు పునరావృతమవుతాయని భయపడుతున్నారు. సారాతో వ్యాధులు కూడా ప్రబలే అవకాశం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు. సారా విక్రయాల గురించి కనిగిరి ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల నియంత్రణపై ప్రభుత్వం పోలీసులకు కూడా అధికారం ఇవ్వడంతో ఇక అన్నీ వారే చూసుకుంటారులే అని భావిస్తూ ఎక్సైజ్ అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదు. బెల్ట్ షాపుల నియంత్రణకు మాత్రమే తమకు అధికారం ఉందని, నాటుసారా తయారీని ఎక్సైజ్ అధికారులు నియంత్రించాల్సి ఉందంటూ స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు పట్టించుకోవడం లేదు.



వి.బైలు మహిళల ఆందోళన (ఫైల్)

అక్రమార్కులకు నాయకుల అండ

నాటుసారా తయారీదారులకు నాయకుల అండ ఉంది. వారిని చూసుకుని అక్రమార్కులు గ్రామాల్లో సారా విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. రెవెన్యూ, అటవీ, పోలీసు శాఖల సహకారం తీసుకుని నాటుసారా తయారీని నిలువరించేందుకు చర్యలు చేపడతాం.

– వెంకట్రావు, ఎక్సైజ్ సీఐ, కనిగిరి

సారాతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి



కొడుకు తరుచూ సారా తాగి ఇంటికి వచ్చి గొడవ చేస్తుంటే మా కోడలు పుట్టింటికి వెళ్లిపోయింది. పెద్ద మనుషులు పంచాయితీ చేయడంతో ఇటీవలే కాపురానికి వచ్చింది. గ్రామంలోనే సారా విక్రయిస్తుండటంతో నా కొడుకు మళ్లీ సారా తాగుతున్నాడు. దీంతో కొడుకు, కోడలు నిత్యం గొడవలు పడుతున్నారు.

– గుడిగుంట్ల గురమ్మ

చనిపోతావని డాక్టర్లు చెప్పినా సారా మానడం లేదు



నాటుసారా కారణంగా నా కుమారుడి ఆరోగ్యం పాడైంది. సారా తాగితే నరాలు చిట్లి చనిపోతావని డాక్టర్లు చెప్పినా వాడు పట్టించుకోవడం లేదు. గ్రామంలోనే సారా దొరుకుతుండటంతో చాటుమాటుగా తాగుతున్నాడు. ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ నా భర్త చనిపోయాడు. నా కొడుకుకు ఏదైనా అవుతుందేమోనని ఆందోళనగా ఉంది.

– కోలా నర్సమ్మ

కుటుంబాలు నాశనమవుతున్నాయి



మైలుచర్ల గ్రామస్తులు నాటుసారా తయారు చేస్తున్నారు. దీని కారణంగా గతంలో అనేక మంది చనిపోయారు. అప్పట్లో ఉద్యమం చేసి సారా తయారీని ఆపించాం. కుటుంబాలు నాశనమవుతున్నా నాటుసారా తయారీ ఆపడం లేదు. ఎక్సైజ్ అధికారులకు తెలిసినా పట్టించు కోవడం లేదు. నాటుసారా తయారీని ఆపితే అన్నీ సర్దుకుంటాయి.

– ఉర్లగంటి దుగ్గమ్మ

సింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో సైకో వీరంగం

- పెద్ద కర్రతో ప్లాట్‌ఫాంపై హల్‌చల్
- అడ్డుకోబోయిన కానిస్టేబుల్‌పై దాడి
- ఓ స్టాల్‌లోని సీసాలు, సామగ్రి ధ్వంసం
- భయభ్రాంతులతో ప్రయాణికుల పరుగు
- కళ్లల్లో కారం చల్లి బంధించిన రైల్వే పోలీసులు



వైర్లతో బంధించిన సైకో కార్తీక్ విలియం

సింగరాయకొండ : ఓ సైకో కర్ర పట్టుకుని వీరంగం సృష్టించాడు. అతడి దాడిలో ఓ రైల్వే కానిస్టేబుల్ గాయపడ్డాడు. ప్రయాణికులు భయభ్రాంతులకు గురై పక్కకు పరుగులు తీశారు. ఈ సంఘటన స్థానిక రైల్వేస్టేషన్‌లో ఆదివారం సాయంత్రం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. చెన్నైలోని క్రోంపేటకు చెందిన కార్తీక్ విలియం తిరుపతి–బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సింగరాయకొండ వైపు వస్తున్నాడు. గంజాయి తాగి ఉన్న విలియం ఆ మత్తులో రైలు బోగీలో ప్రయాణికులపై వీరంగం సృష్టించడంతో వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఆ తర్వాత సింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో దిగి చేతిలో కర్ర తిప్పుతూ ప్లాట్‌ఫాంపై హల్‌చల్ చేశాడు. ఓ స్టాల్‌పై దాడి చేసి అందులోని సీసాలను ధ్వంసం చేశాడు. అతడి ప్రవర్తనతో ప్రయాణికులు దూరంగా వెళ్లిపోయారు. విషయం తెలిసి అడ్డుకోబోయిన రైల్వే కానిస్టేబుల్ ఎస్‌డీ షాకీర్‌పై రాళ్లు రువ్వడంతో అతని కుడి కాలుకు తీవ్రగాయమైంది. ఆ తర్వాత భారీ ఆకారంలో ఉన్న సైకోను ప్రయాణికులు, ప్లాట్‌ఫాంపై సమోసాలు అమ్ముకునే వారు కట్టడి చేసేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చివరకు అతడి కంట్లో కారం చల్లి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వైర్లతో కట్టేసి బంధించారు. సైకోను ఒంగోలు రైల్వే పోలీసుస్టేషన్‌కు తరలించనున్నట్లు కానిస్టేబుల్ రామారావు తెలిపారు.

విద్యుదాఘాతానికి రైతు బలి



మృతదేహాన్ని పోస్టుమార్టానికి తీసుకెళ్తున్న బంధువులు



సుబ్బారెడ్డి మృతదేహం

కుంచేపల్లి (పొదిలి) : పొలంలో మోటార్ ఆన్ చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై ఓ రైతు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని మల్లవరం సమీప పొలాల్లో శనివారం రాత్రి జరిగింది. వివరాలు.. కుంచేపల్లి గ్రామానికి చెందిన రైతు పేరం సుబ్బారెడ్డి(37) మల్లవరం గ్రామానికి చెందిన భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. పొలంలో వరి నాటేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. కయ్యలకు నీరు పెట్టేందుకు వచ్చి మోటార్ ఆన్‌చేసే సమయంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పొలానికి నీరు కట్టేందుకు వెళ్లిన సుబ్బారెడ్డి ఎంతకూ తిరిగి రాలేదు. తెల్లవారినా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన సుబ్బారెడ్డి బంధువులు పొలం వద్దకు వెళ్లగా అక్కడ విగతజీవిగా కనిపించాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆసరగా ఉన్న పెద్ద ఉన్నట్టుండి చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఎస్‌ఐ ఎస్.సుబ్బారావు వైద్యశాలకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. బంధువుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగిస్తామని వివరించారు.

జ్వరంతో బాలుడి మృతి



బాలుడు వెంకటేష్ మృతదేహం

మార్కాపురం : తీవ్ర జ్వరంతో బాధపడుతున్న బాలుడు పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ సంఘటన పట్టణంలోని వడ్డె బజార్‌లో ఆదివారం జరిగింది. వివరాలు.. స్థానికంగా నివాసం ఉండే ఆంజనేయులు కుమారుడు వెంకటేష్ (12) పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. రెండు రోజులుగా జ్వరం వస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి 10 గంటల సమయంలో స్నానం చేసి వచ్చి ఇంట్లోనే కళ్లు తిరిగి కిందపడిపోయాడు. తల్లిదండ్రులు ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా మృతి చెందాడు. మృతదేహాన్ని పట్టణ ఎస్‌ఐ బి.శ్రీకాంత్ పరిశీలించి వివరాలు సేకరించారు.

శిశువుకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా ఇన్‌చార్జి పీడీ లక్ష్మీదుర్గ



శిశువును పరామర్శిస్తున్న ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ లక్ష్మీదుర్గ

ఒంగోలు టౌన్ : ఒంగోలులోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 15 రోజుల శిశువుకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్ లక్ష్మీదుర్గ సూచించారు. మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో 15 రోజుల శిశువును తల్లిదండ్రులు వదిలి వెళ్లిన నేపథ్యంలో ఆ శిశువును గుర్తించి శనివారం అర్ధరాత్రి రిమ్స్‌కు తరలించారు. కేజీ బరువు కలిగిన ఆడ శిశువును రిమ్స్‌లోని అత్యవసర విభాగంలో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జి పీడీ లక్ష్మీదుర్గ రిమ్స్‌కు వెళ్లి ఆ శిశువు ఆరోగ్య స్థితి గురించి అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్ వల్లీశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి యాస్మిన్‌తో కూడా మాట్లాడారు.

కలెక్టర్, కమిషనర్ ఆరా

మార్కాపురంలో శిశువును తల్లిదండ్రులు నిర్ధాక్షిణ్యంగా వదిలేసి వెళ్లిన సంఘటనపై కలెక్టర్ వి.వినయ్‌చంద్, మహిళా శిశు సంక్షేమశాఖ కమిషనర్ అరుణ్‌కుమార్ ఆరా తీశారు. ఒంగోలులోని రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆ శిశువు ఆరోగ్య పరిస్థితి గురించి ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గను అడిగి తెలుసుకున్నారు. ఆ శిశువుకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు.



my సెల్ఫీ గణేశ..!



వినాయక ప్రతిమతో యువకుడు



నాగసాయి, కమ్మపాలెం, ఒంగోలు



నాగభార్గవ్, ఒంగోలు

ఫొటోగ్రఫీ పాతపడింది. ఎవరి దగ్గరకో వెళ్లి 'ప్లీజ్ ఒక్క ఫొటో తీయరూ' అని వేడుకొనే అవసరం లేకుండా సెల్ఫీ వచ్చేసింది. అందుకే తమ ఇష్టదైవం గణాధిపతితో కూడా భక్తులు సెల్ఫీలు దిగి సంబరపడుతున్నారు.

– సాక్షి, ఒంగోలు



భాను తేజ, భవ్య, త్రిపురాంతకం



ఎస్‌కే రఫీ, చీమకుర్తి



రాజా నాయక్, పీఆర్‌సీ తండా, పుల్లలచెరువు మండలం



సీహెచ్.విష్ణు, జమ్మనపల్లి, మార్కాపురం మండలం



శ్రీముగ్ధ, సాయిూస్ పేరడైజ్, ఒంగోలు



నమిత, నిషిత, చినగంజాం



భక్తి పారవశ్యంలో యువతి

ప్రతి
లాడి
జరిగ
కుర్ర
కేరిం
డ్యాన
జ్ఞన
ఆది
రావ
వినా
వేలా
తమ
ర్తిగా
నీటి
స్వీక



దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులో తరలుతున్న విగ్రహాలు





చీమకుర్తిలో దేవతామూర్తుల వేషధారుల మధ్య నిమజ్జనం





మార్కాపురంలో నాణేలతో ఏర్పాటు చేసిన గణేశుడు



పాకల తీరంలో పోలీసు బందోబస్తు మధ్య..



చీరాల వాడరేవులో నిమజ్జన ఘట్టం



స్వర్ణలోని గలభపేటకు చెందిన యువకుల కేరింతలు

కలర్‌ఫుల్ గణపతి!

వేడుకగా నిమజ్జన ఘట్టం

...స్త్రీట్ రంగులతో కళకళ
...ంది. గల్లీగల్లీలో వేడుక
...గింది. మైకుల హోరు..
...కారు జోరు.. భక్తుల
...తల నడుమ తీన్‌మార్
...స్సులతో గణపయ్య నిమ
... ఘట్టానికి తరలివెళ్లాడు.
...వారం సెలవు కూడా కలిసి
...డంతో జిల్లా వ్యాప్తంగా
...యక నిమజ్జన వేడుకలో
...దిమంది పాల్గొన్నారు.
... ఇష్టదైవానికి మనస్ఫూ
... నమస్కరించి ప్రతిమలు
...లో వేశారు. ప్రసాదాలు
...రించి ఇంటిదారి పట్టారు.

- సాక్షి, ఒంగోలు



సొంత కారుపై గణపయ్య.. ఒంగోలు నుంచి తరలుతున్న ప్రతిమలు..



యర్రగొండపాలెంలో మొక్కజొన్న కండెలతో ఏర్పాటు చేసిన ప్రతిమ



బేస్తవారిపేటలో నిమజ్జనం సందర్భంగా ఉట్టి కొడుతున్న మహిళలు



వేటపాలెంలో విఘ్నేశ్వరుడ్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు



కనిగిరిలో యువకుల సందడి



కొత్తపట్నం సముద్ర తీరం ఇలా..

సాక్షి క్లాసిఫైడ్స్

DRIVING SCHOOL

■RK కార్ & స్కూటీ డ్రైవింగ్ స్కూల్ ఒంగోలు న్యూమోడల్ పవర్ స్టీరింగ్ కార్లపై మీ ఇంటి వద్దనే డ్రైవింగ్ శిక్షణ. స్త్రీలకు – స్త్రీలచే స్కూటీ డ్రైవింగ్ శిక్షణ ఇవ్వబడును. ✆ 86865 07888 రామకృష్ణ [O-595283]

■మహిళ స్కూటీ డ్రైవింగ్ స్కూల్- ఒంగోలు. ట్రాఫిక్‌లో పూర్తి కాన్ఫిడెన్స్‌తో నడిపే వరకు శిక్షణ ఇవ్వబడును. స్వంతగా డ్రైవ్ చేసుకొనుటకు స్కూటీలు అద్దెకివ్వబడును ✆ 86865 07888 [O-595276]

FREE COMPUTER EDUCATION

■నిరుద్యోగ యువతియువకులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును. Q:10th,A:18to35,నెం.5,B-బ్లాక్, 3rdఫ్లోర్, గుప్తాస్ స్క్వేర్, 60అ॥రోడ్, ఒంగోలు.✆ 99894 81868 [O-595303]

దూరవిద్య ద్వారా 10th /ఇంటర్/డిగ్రీ

■డైరెక్ట్,10th/ఇంటర్‌వన్‌సిట్టింగ్ నాగార్జునయూని॥ ద్వారా B.A, B.Com, B.Sc., M.A.(All), M.Sc (All), B.LiSc, M.LiSc, ఎగ్జామ్స్ Dec-2017 లాస్ట్ డేట్ 31-8-17. ప్రకాశం అకాడమి. Opp: మున్సిపల్ ఆఫీసు, ఒంగోలు. ✆ 70936 21555. [O-595444]

ఉచిత శిక్షణ

■AP.Govtద్వారాట్యాలీ,DTP,టైలరింగ్ (స్త్రీలకు) నేర్పించి జాబ్‌కల్పించబడును. టైలరింగ్ నేర్పించబడును. నేర్చుకున్న వారికి(స్త్రీలకు) కుట్టుమిషన్ ఫ్రీగా ఇవ్వబడును. ఫ్రీహాస్టల్+ఫ్రీ భోజనంకలదు. K.K. కంప్యూటర్స్, ఒంగోలు ✆ 99081 54462 [O-595286]

PLOT FOR SALE

■చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/ వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-617312]

■చిలకలూరిపేటకి 8 కి.మి మార్టూరుకి 3కి.మి నేషనల్ హైవేకి దగ్గరగా DTCP (Govt)వారి అప్రూవల్ ప్లాటు తక్కువ ధరకు అమ్మబడును వాయిదాల సౌకర్యం కలదు.సంప్ర: 98667386 09 ,9603413908, 99 49911691 [C-860772]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పొలము అమ్మబడును

■ప్రకాశంజిల్లా, పెద్దారవీడుదగ్గర, 20 ఎకరాలు పొలం – కరెంటు, బోరు, ఫెన్సింగ్ మరియు క్లియర్ టైటిల్‌తో ఉన్నది అమ్మబడును. వివరాలకు సంప్ర॥ ✆ 97048 54047 [O-595422]

■పొలం అమ్మబడును. ప్రకాశం జిల్లా అద్దంకి (మండలం) నుండి శింగరకొండ పోయే రోడ్డు నందు ఆంజనేయస్వామి గుడి(గోపాలపురం)కి దగ్గరలో, చెన్నై-నార్కెట్‌పల్లి హైవే, ప్రముఖ విద్యాలయాల ప్రక్కన, ఇండియన్ పెట్రోల్‌బంక్‌కు దగ్గరలో రోడ్డుకు ఆనుకొని 1.17 సెంట్లు పొలం మరియు ఎదురుగా 1.26 సెంట్లు, 60 సెంట్ల పొలం విడివిడిగా అమ్మబడును. కమర్షియల్ మరియు ఇంటి నిర్మాణానికి, అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్‌కు అనువుగా యున్నది. సంప్ర॥ పసుపులేటి సుబ్బారావు ✆ 9848005889, 8187808384, 9394833394 [G-990]

BUSINESS OFFER

■శ్రీఅమూల్యమల్టీగ్రెయిన్‌పౌడర్-పౌష్టికాహారంతో మీఆరోగ్యాన్ని,తక్కువపెట్టుబడితోఅధికఆదాయాన్నిసంపాదించుకోవచ్చు. జిల్లాలోని నిరుద్యోగులు M/Fస్వయంగా పరిశీలించుకొని మీ ప్రాంతంలోనే స్వయం ఉపాధి పొందండి ✆ 93473 25700 [O-595278]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కంపెనీ యొక్క R.O మినరల్ వాటర్ ప్లాంట్స్ రూ.2 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి స్థాపించండి. 3 నెలల తరువాత నుండి లాభాలను అర్జించండి. సంప్రదించండి : 85000 74575. [N-878188]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■(Govt.Regd.) బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు కంపెనీలలో ఉన్నవి విడిపించి కొనబడును. క్యారెట్లును బట్టి రేటు. ఈరోజు ధర చెల్లించబడును. ✆ 96039 41444 [O-595268]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

కొవ్వొత్తుల తయారి

■శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారి కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర॥ ✆ 76609 89825 [O-592896]

■అచ్చులు, మైనం అమ్మబడును. తయారైన క్యాండిల్స్ కొనబడును. రోజువారి సంపాదన. సంప్ర॥ శ్రీనివాస క్యాండిల్స్, విన్స్ హాస్పిటల్ ప్రక్కన, బాపట్ల, గుంటూరు జిల్లా. ✆ 79976 69385 [O-595302]

HEALTH CARE

■బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747 [G-597359]

మ్యారేజ్ బ్యూరో



■అరుణోదయ మ్యారేజ్ బ్యూరో: రెడ్డి, కమ్మ, కాపు దేశ, విదేశీ, మిడిల్‌క్లాస్, 1వ,2వ వివాహాలు కూడా కుదర్చబడును. వివరాలకు సంప్ర॥ అంజయ్యరోడ్, ఒంగోలు. ✆ 8500 786 789 [O-595448]

Wanted

■TATA ఏస్ ఆటోడ్రైవర్స్ కావలెను.ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత.లైసెన్స్‌బ్యాడ్జి+20to40 సం॥ గలవారు సంప్ర॥ హిమాలయ మొబైల్ ఫ్రీజర్ బాక్స్ సర్వీస్, అంజయ్యరోడ్,ఒంగోలు.✆9949778810O [O-595306]

■భైరవయాడ్స్ నందు ఏజెంట్‌గా పనిచేస్తూ అధిక ఆదాయం పొందండి. మార్కాపురం ఆఫీసు నందు స్టాఫ్ కావలెను. ఏజెన్సీ కావల్సిన వారు మరియు పూర్తి సమాచారం కొరకు సంప్ర॥ ✆ 90303 06129 [O-595307]

■Aqua Guard వాటర్ ప్యూరిఫయిర్ కంపెనీ నందు ఒంగోలులో పనిచేయుటకు ఆసక్తి గల యువతీ, యువకులు కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు.✆ 9866715926 [O-595285]

■Airtel DTH డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఒంగోలు ఏరియా నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ / బి.టెక్ A: 21 to 28. ✆ 99513 31182, 99516 18000 [O-595301]

■హెర్బల్‌లో పనిచేస్తున్న వారికి, పనిచేసి మానేసిన వారికి & కొత్త వారికి P/F New Life అందించే సదావకాశం న్యూట్రిషన్ అడ్వైజర్ సంప్ర॥ ✆ 70754 01224, 70939 41909 [O-595304]

■నిరుద్యోగ యువతి యువకులకు బ్యాంకింగ్ & ఫైనాన్స్ నందు ట్రైనింగ్ ఇచ్చి, ఉపాధి కల్పించబడును. Q:డిగ్రీ,A:21to28.సంప్ర॥రాజు కాంప్లెక్స్ నెం.16 దిబ్బలరోడ్, ఒంగోలు.✆ 79810 74969 [O-595447]

■మా సంస్థ నందు పనిచేయుటకు ఫుల్‌టైమ్ వర్కర్స్, డ్రైవర్లు, స్టాల్ బాయ్స్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఫ్రీరూమ్ + ఫ్రీభోజనం కలదు. ✆ 93473 25700, 81064 66677 [O-595279]

■ప్రముఖ VR న్యూస్ ఛానల్ నందు పనిచేయుటకు అనుభవంగల స్క్రిప్ట్‌రైటర్స్, కెమెరామెన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్(తెలుగు టైపింగ్ తప్పనిసరి) కావలెను. ✆ 98850 94367 [O-595260]

■కర్నూల్‌రోడ్ TWILLS షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ కావలెను. ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత సంప్ర॥ ✆ 90322 76432 [O-595131]

■ప్లాస్టిక్ పరిశ్రమ. మీ ఇంటి వద్దనే. నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ ప్రై. - 97059 29911. [R-120]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597439]

■ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■NMR రిసార్ట్స్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. అ:8thఆపైనా, మంచి జీతం సంప్ర✆8977334757, 9640015088 [G-597440]

■విలేకర్లు కావలెను. రాయలసీమ ప్రతిభ, తెలుగు దినపత్రికకు ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పని చేయుటకు యువతీ / యువకులు కావలెను. బొల్లవరం శివకుమార్ - ఎడిటర్ - 90105 12738. [L-598801]

■Hyd. లో 5 స్టార్ హోటల్స్ ఫీలిం ఫంక్షన్‌లో, క్యాటరింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. రూం+ మీల్స్ ఫ్రీ. సాత్విక (ఎ) ప్రైవేట్ లి॥, Sec. ఫోన్:8187842675, 7702136573. [H-691561]

■మెకానిక్స్ ఐటిఐ చదివినవారు సైకిల్స్ మరియు ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్ ఫిట్టింగ్ చేయుటకు కావలెను.స్మార్ట్‌లైఫ్ షోరూమ్ (బి.ఎస్.ఎ. హెర్కులెస్) మంగమూరు రోడ్డు, ఒంగోలు. 79972 33311 [G-146]

■Wanted Teachers & Tuitor's For 1st to 10th Class in Ongole. English Fluency Must. Cont. Sumedha Academy Ongole. ✆ 97055 20192 [O-595284]

■Wanted Faculty For Tally & DTP. Provides any Course @ Rs. 999. MOM Computers Institutions, Anjaiah Road, Ongole ✆ 81849 43954 [O-595446]

రోడ్డెక్కిన డీసీసీబీ రచ్చ

సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

ప్రకాశం కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు ఈదర మోహన్ తన పదవికి రాజీనామా చేయడం, లేఖను సహకార శాఖామంత్రి ఆదినారాయణరెడ్డికి పంపడంతో ఈ వివాదం రచ్చకెక్కింది. తన రాజీనామాకు ఆ శాఖ కమిషనర్ జె.మురళి వేధింపులే కారణమని, విచారణల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని ఈదర పేర్కొంటుండగా.. డీసీసీబీలో ఎటువంటి తప్పు, అక్రమాలు జరగనపుడు గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకోవడమెందుకన్నది కమిషనర్ వాదన. అసలు చైర్మన్ ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చింది? అక్రమాలు, అవినీతి జరగకుండానే ఉన్నతాధికారుల విచారణ ఎందుకు? ఈదర చెప్పినట్లు కమిషనర్ వేధింపులు నిజమా? లేక నిజంగానే అవినీతి జరిగిందా..? డీసీఎంఎస్ అక్రమాలకు, డీసీసీబీకి మధ్య లింకు ఉందా? కనిగిరి డీసీఎంస్ ఆస్తుల వేలంలో అక్రమాలు జరిగాయా..? ఇందులో డీసీఎంఎస్‌తో పాటు డీసీసీబీ అధికారుల ప్రమేయం ఉందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

కమిషనరేట్ అధికారుల వాదన వింటే డీసీసీబీ లోనూ పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. ప్రకాశం డీసీసీబీ పై ఎటువంటి విచారణ జరపడంలేదని ఆ శాఖ కమిషనర్ మురళి పైకి చెబుతున్నా.. డీసీసీబీ తో పాటు డీసీఎంఎస్‌లో జరుగుతున్న పలు అక్రమాలపై ఉన్నతస్థాయిలో అధికారులు లోతైన విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. అక్రమాలకు సంబంధించిన ప్రాథమిక సమాచారం ఇప్పటికే ఉన్నతాధికారికి చేరినట్లు తెలుస్తోంది.

–ప్రధానంగా డీసీసీబీ లాభాలు చూపించడం వాస్తవం కాదన్న విషయం విచారణలో తేలినట్లు సమాచారం. రిజర్వ్ లో ఉండాల్సిన రూ.3.38 కోట్ల గ్రాడ్యుటీ లాభాల్లో చూపించారని, ఎన్పీఏ రైటాఫ్ పే రూ.4 కోట్ల మేర తగ్గించి చూపారని, మరో రూ.1.90 కోట్లు సైతం లెక్కల్లో తేడాలు చూపి లాభాల్లో ఉన్నట్లు చూపారని విచారణ నివేదికలో వెలుగు చూసినట్లు తెలుస్తోంది. దీంతో పాటు పలురకాల అక్రమాలు విచారణలో బయటపడే అవకాశమున్నట్లు విశ్వసనీయ సమాచారం. 2015–16 నాబార్డ్ ఆడిట్ రిపోర్ట్ పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూసే అవకాశముంది. ప్రకాశం డీసీసీబీ అక్రమాలకు సంబంధించి ఇప్పటికే ఆరు నెలల క్రితం ఇద్దరు ఉద్యోగులు డిస్మిస్ అయ్యారు. మరో అధికారి సస్పెండ్ అయ్యారు. వైస్ చైర్మన్ మస్తానయ్య డీసీసీబీ అక్రమాలపై పలుమార్లు బహిరంగంగానే ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

ఇక డీసీఎంఎస్‌కు డీసీసీబీ రుణం మంజూరు చేసింది. ఈ మొత్తం వసూళ్లలోనూ పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. సకాలంలో డీసీఎంఎస్ రుణం చెల్లించకపోవడంతో డీసీసీబీ కనిగిరి డీసీఎంస్ పరిధిలో తాకట్టు పెట్టిన విలువైన స్థలాన్ని వేలం వేసింది. ఇక్కడి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్వలాభాపేక్షతో విలువైన స్థలాన్ని వేలంలో పెట్టినట్లు సమాచారం. ఉదాహరణకు రూ.10 వేల అప్పుకు రూ.లక్ష విలువ చేసే స్థలాన్ని వేలంపెట్టి దీంట్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. ఈ అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరుగుతోంది. ఇందులో భాగంగా అటు డీసీసీబీ ఇటు డీసీఎంఎస్ సేల్ ఆఫీసర్స్‌ను సివిల్ కోర్టు ప్రొసీజర్స్ లో భాగంగా విచారణ జరుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. నేడో రేపో ఈ విచారణ నివేదిక వెలుగులోకి రానుంది. నిబంధనల మేరకు విచారణ చేస్తున్నామని, అక్రమాలు జరిగి ఉంటే అన్నీ బయటపడతాయని, ఆ తరువాతే చర్యలుంటాయని కమిషనరేట్ అధికారులు చెబుతున్నారు. ఇందులో డీసీసీబీ ప్రమేయమున్నా వెలుగులోకి వస్తుందంటున్నారు. వాస్తవానికి డీసీసీబీకి సంబంధించిన పలు అక్రమాలు కమిషనర్ దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది.

ఏమీ తేలకముందే డీసీసీబీ చైర్మన్ ఉలిక్కి పడుతున్నారని, తప్పు చేయనప్పుడు భయమెందుకన్నది కమిషనరేట్ అధికారుల వాదన. అయితే.. ఉద్దేశపూర్వకంగానే సహకారశాఖ కమిషనర్ మురళి తనను, సిబ్బందిని వేధిస్తున్నారని, ఆయనే స్వయంగా పిటిషన్లు పెట్టించి విచారణకు ఆదేశిస్తున్నారన్నది చైర్మన్ ఈదర వాదన. కమిషనర్ వేధింపులు తాళలేకే పదవికి రాజీనామా చేసినట్లు ఈదర ఆదివారం 'సాక్షి'కి తెలిపారు. రాజీనామా లేఖను మంత్రి ఆదినారాయణరెడ్డికి రిజిస్టర్ పోస్టు ద్వారా పంపినట్లు చెప్పారు. ఒక ఐఏఎస్ స్థాయి అధికారి పిటీషన్లు పెట్టించడం దారుణమన్నారు. రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వం ఫెయిల్యూర్ అవడంతోనే కొందరు అధికారులు వ్యవస్థలపై దాడులు చేసి నిర్వీర్యం చేస్తున్నారని ఈదర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఒంగోలు డెయిరీని, డీసీఎంస్‌ను నాశనం చేశారన్నారు. మొత్తంమీద ఈదర రాజీనామా ఎపిసోడ్ అటు ఆ శాఖ ఉన్నతాధికారి, చైర్మన్ మధ్య గొడవను రచ్చకీడ్చింది. ఈ నేపథ్యంలో ప్రకాశం డీసీసీబీ, డీసీఎంఎస్ అక్రమాలు వెలుగు చూస్తాయా..? లేక మంత్రులు, ప్రభుత్వం పెద్దల జోక్యంతో కనుమరుగౌతాయా..? అన్నది వేచి చూడాల్సిందే..!

నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

ఒంగోలు టౌన్ :

న్యాయ విజ్ఞాన సదస్సును సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక మహిళా శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్ లక్ష్మీదుర్గ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి ప్రియదర్శిని పాల్గొంటారన్నారు.

పశువుల్లో వ్యాధుల నివారణకు జాగ్రత్తలే కీలకం

- నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం
- పాడి రైతులకు సూచనలు, సలహాలు

ఒంగోలు టూటౌన్ /పొదిలి : వర్షాకాలం వచ్చిందంటే పశువులు రక రకాల వ్యాధుల బారిన పడుతుంటాయి. ఒకొక్క పర్యాయం ఈ వ్యాధులు పాల ఉత్పత్తిపై ప్రభావం చూప టంతో పాటు, పునరుత్పత్తితో పాటు పశువులు కూడా మరణించే ప్రమాదం ఉంది. ప్రధానంగా గొంతు వాపు, జబ్బవాపు, చిటిక వ్యాధి సోకే ప్రమాదం ఉంది. వ్యాధి రాక ముందు తీసు కోవాల్సిన జాగ్రత్తలతో పాటు, వచ్చిన తర వాత నివారణ చర్యల గురించి పశు వైద్యులు సూచిస్తున్నారు.

గొంతు వాపు వ్యాధి:
ఈ వ్యాధి నల్లజాతి రకాలైన గేదెలు, దున్నల్లో ఎక్కువగా వస్తుంది. దీని కారణంగా గొంతు వాచి పోయి ఉంటుంది. ఒక రకమైన సూక్ష్మజీవి వలన పశువుల్లో ఈ వ్యాధి సోకుతుంది. పల్లపు ప్రాంతాలు, నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో నీరసంగా ఉండే పశువుల్లో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. గాలికుంటు సోకిన పశువు ల్లో కూడా గొంతువాపు వచ్చే ప్రమాదం ఉంది.

లక్షణాలు :
వ్యాధి సోకిన పశువులు శ్వాస పీల్చినపుడు ఆయాసం వస్తుంది. గురక వినిపిస్తుంది. గొంతు పై భాగం, మెడ కింది వాపు వస్తుంది. తీవ్ర జ్వరం వచ్చి పశువు మరణిస్తుంది.

నివారణ చర్యలు :
జూన్, జూలై, ఆగస్టు నెలల్లో పశుపోషకులు వారి పశువులకు ముందస్తు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి. పౌష్టికాహారం అందించాలి.వ్యాధి సోకిన పశువులను మిగిలిన వాటి నుంచి వేరు చేయాలి. కొష్టాలను, పరిస రాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలి.

జబ్బవాపు వ్యాధి
ఈ వ్యాధి తెల్లజాతి రకాలైన ఆవులు, ఎద్దులకు సోకుతుంది. ఆరోగ్యంగా బలంగా ఉండే పశువు ల్లో వ్యాధి ఎక్కువగా వస్తుంది. తొలకరి చినుకులు పడ్డాక ఉష్ణ ప్రాంతాలు, వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పులు, తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతా ల్లోని పశువులకు వ్యాధి సోకుతుంది. బ్యాక్టీరియా వలన ఈ వ్యాధి ఎక్కువగా సోకుతుంది. కలుషిత మైన ఆహారం తినటం, కలుషితమైన నీరు తాగ టం కారణంగా వ్యాధి సంక్రమిస్తుంది.

లక్షణాలు :
బలంగా, ఆరోగ్యంగా ఉన్న ఆరు మాసాల నుంచి రెండేళ్ల వయసున్న పశువుల్లో ఈ వ్యాధి వస్తుంది. వ్యాధి లక్షణాలు గుర్తించే లోపు పశు వులు మృతి చెందుతాయి. జబ్బ, తొడకండ రాలపై వాపు వస్తుంది. వాపు ఉన్న చోట తాకితే శబ్దం వస్తుంది. వ్యాధి సోకిన పశువులు ఆహారం తీసుకోలేవు, నీరసం వస్తుంది.

నివారణ చర్యలు :
వర్షాకాలం రాక ముందే పశువులకు ముందస్తు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి. వ్యాధి సోకిన పశువుల మల,మూత్రాలను, అవి తింటూ మధ్యలో వదిలేసిన గ్రాసాన్ని, ఆహారాన్ని కాల్చి వేయాలి. మరణించిన పశువు లను సున్నము వేసిన గోతిలో పూడ్చి పెట్టాలి.


గేదెలు

చిటిక వ్యాధి :
ఈ వ్యాధి గొర్రెల్లో వస్తుంది. ఎంటరో టాక్సీ మియా అనే బాక్టీరియా వలన తొలకరి వర్షాలు కురిసే సమయంలో ప్రారంభం అవుతుంది. ఏడాది వయసు కలిగిన గొర్రెల్లో ఇది ఎక్కువగా సోకుతుంది. వ్యాధి సోకిన గొర్రెలు తక్కువ సమయంలోనే చనిపోతాయి.

లక్షణాలు :
వ్యాధి సోకిన గొర్రెలు నీరసంగా ఉంటాయి. కొద్ది సేపటికే గిలా గిలా కొట్టుకుంటాయి. పైకి ఎగురుతుంటాయి. ఎగురుతూ కింద పడి మృతి చెందుతాయి.

నివారణ చర్యలు :
వర్షాలు రాక ముందే గొర్రెలు అన్నింటికీ ముందస్తుగా టీకాలు వేయించుకోవాలి. వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి విడి చేయాలి. ప్రత్యేకంగా ఉంచి వైద్యం చేయించుకోవాలి.

గాలికుంటు వ్యాధి :
వర్షాకాలంలో గాలికుంటు వ్యాధి ఎక్కువగా సోకుతుంది. ఈవ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుంది. ఒక సారి ఈ వ్యాధి సోకిన గేదెల్లో పాల ఉత్పత్తిలో గణనీయమైన మార్పు జరుగుతుంది. సగానికి సగం పాల ఉత్పత్తి తగ్గుతుంది. వ్యాధి సోక కుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలి. సూక్ష్మజీవుల కారణంగా పశువులకు వ్యాపి స్తుంది. వ్యాధి సోకిన పశువుల పాల నుంచి దూడలకు సోకుతుంది. ఆ పాలు తాగిన దూడ లు కూడా వ్యాధి బారిన పడతాయి.

లక్షణాలు :
నోరు, గిట్టల మధ్యన బొబ్బలు ఏర్పడతాయి. ఒకటి నుంచి నాలుగు వారాల వ్యవధిలో ఈ బొబ్బలు చితికి పుండ్లుగా మారతాయి. పశువుల నోటిలో చిగుళ్లపై పొక్కులు వస్తాయి. దీంతో పశువు నీరసించి పోయి నోటి నుంచి సొంగ కారుతుంది. పాల ఉత్పత్తి బాగా తగ్గిపోతుంది.

పాలజ్వరం :
పాడి పశువులు ఈనిన తర్వాత పాలజ్వరం బారిన పడే అవకాశం ఉంది. ఈ వ్యాధిపై రైతు లకు అవగాహన తప్పనిసరి. పాలజ్వరం అంటే పాడి పశువు జ్వరంతో బాధపడటమేనని రైతుల భావిస్తారు. కానీ అది సరికాదు. ఆరోగ్య వంతమైన పశువు శరీర ఉష్ణోగ్రత 101.4 డిగ్రీల ఉంటుంది. పాల జ్వరం వచ్చిన పశువు శరీర ఉష్ణోగ్రత 97 నుంచి 99 డిగ్రీలకు తగ్గిపోతుంది. ఈ వ్యాధి ఎక్కువగా ఆవులు, గేదెలు ఈనిన వారంలోపు అధిక పాలదిగుబడినిచ్చే పశువుల్లో కనిపిస్తుంది. పొదుగులో ఉన్న మొత్తం పాలు పితకడం వల్ల పాల జ్వరం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

జున్నుపాలు :
సాధారణ పాలల్లో ఎక్కువ శాతం కాల్షియం నష్టపోయి ఈ జ్వరం బారిన పడే అవకాశం ఉంది. ఈ వ్యాధి వచ్చిన పశువులు తలమెడ ఒకవైపునకు తిరిగి తలను డొక్కలో పెట్టుకోని పడుకుంటుంది. తన్నుకోవడం, కండరాల్లో వణుకు స్పష్టంగా కనిపిస్తుంది. కళ్ల నుంచి నీరు కారుతూ చెవులు వాలిపోయి ఉంటాయి. ఈ వ్యాధి నివారణకు పొదుగు నుంచి మొత్తం పాల పితకరాదు. చూడితో ఉన్న సమయంలో సమీకృత ఆహారం అందించాలి. పశువైద్యుని సలహా మేరకు చూడితో ఉన్నప్పుడు ఈనిన తర్వాత కాల్షియం, మెగ్నీషియం మందులు వాడాలి. పాల జ్వరం వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే కాల్షియం, మెగ్నీషియం మందు నరాల ద్వారా రక్తంలోకి వైద్యుని పర్య వేక్షణలో ఎక్కించాలి. పశువుకు విశ్రాంతి తప్పని సరి.

ప్రతి పల్లెకు కార్గో సేవలు

- అత్యంత వేగవంతంగా సరుకు రవాణా
- ప్రారంభోత్సవంలో ఆర్టీసీ ఆర్ఎం ఆదం సాహెబ్

ఒంగోలు : ప్రతి పల్లెకు కార్గో సేవలు అందిం చేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందని, వ్యాపారులు, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం ఆదంసాహెబ్ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసీ కార్గో సేవల కార్యాలయాన్ని ఆదివారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యాలయం లో తొలి బుకింగ్‌ను ఆయనే బుక్ చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో దశాబ్దాల తరబడి కార్గో సేవలు ఏఎన్ఎల్ సంస్థ పరిధిలో నడిచాయన్నారు. అయితే గత మేనేజింగ్ డైరె క్టర్ నండూరి సాంబశివరావు హయాంలో ఈ వ్యవస్థను ఆర్టీసీనే పూర్తిస్థాయిలో నడిపిస్తే లాభాలు వస్తాయని ఆశించి అందుకు అనుగు ణంగా ఉత్తర్వులు జారీచేశారన్నారు. వాస్త వానికి ప్రకాశం రీజియన్‌లో కేవలం 90 బస్సు ల్లో మాత్రమే ఆర్టీసీ కార్గో సేవలు పంపేందుకు అవకాశం ఉందన్నారు. ఆర్టీసీ ప్రకాశం రీజియన్



కార్గో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఎం

పరిధిలో రూ.2కోట్ల వ్యాపారం చేశామన్నారు. ఆదివారం నుంచి ఏఎన్ఎల్ ఒప్పందం రద్దు అయినందున ఇక అన్ని బస్సుల్లోనూ సరుకు రవాణా చేసేందుకు అవకాశం లభించింద న్నారు. ఆర్టీసీ ఒంగోలు డిపో ఏటీఎం మేనేజర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ బుక్ చేసిన వస్తువు ఎన్నింటికి బుక్‌చేశారు, ప్రస్తుతం వస్తువు ఎక్కడ ఉంది, ఎంతసేపట్లో వస్తువు చేరుతుంది, డెలివరీ అయిందా లేదా అనేది కూడా లైవ్ ట్రాక్ సిస్టం ద్వారా వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. ఎన్ఎంయూ రీజనల్ కార్యదర్శి ఎస్.ప్రసాద రావు మాట్లాడుతూ గేట్‌మీటింగ్‌ల ద్వారా కార్గో వస్తువుల రవాణాకు సంబంధించి డ్రైవర్లు, కండక్టర్లు తదితరులకు అవగాహన కల్పించాలని అధికారులకు విజ్ఞప్తిచేశారు. ఒక డిపో మేనేజర్ అయితే కార్గో సేవలంటేనే విమ ర్శలు చేస్తున్నారని, అతనిపై చర్యలు చేపట్టి మరో మారు ఇటువంటి విమర్శలు రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి రవి మాట్లాడుతూ ఏ వస్తువులు రవాణా చేయ వచ్చు, ఏవి చేయకూడదనేవాటిపై కూడా కార్మికులకు తెలియజేయాలని విజ్ఞప్తిచేశారు.

మహోన్నత వ్యక్తి మదర్ థెరిస్సా

– ఎంపీ వైవీ సుబ్బారెడ్డి


అంధ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీ వైవీ

ఒంగోలు టౌన్ : మదర్ థెరిస్సా అందించిన సేవలు అజరామర మని ఒంగోలు పార్లమెంటు సభ్యుడు, మదర్ థెరిస్సా విగ్రహ దాత వైవీ సుబ్బారెడ్డి కొనియా డారు. మదర్ థెరిస్సా 107వ జయంతిని పురస్కరించుకొని మదర్ థెరిస్సా స్టాట్యూ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డీఓ కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి నిర్వ హించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో తొలిసా రిగా 1949లో ఛారిటీ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా, ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా విస్తరించారన్నారు. మొత్తం 120 దేశాల్లో 610 ట్రస్ట్‌లు ఏర్పాటు చేశారన్నారు. మదర్ థెరిస్సా అందించిన సేవలకు నోబెల్ బహుమ తితోపాటు భారతరత్న, సెయింట్ హుడ్ కూడా వరించాయన్నారు. మదర్ థెరిస్సాను ఆద ర్శంగా తీసుకొని సమాజానికి తమవంతు సహాయం అందించాలని వైవీ కోరారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గర టయ్య, మదర్ థెరిస్సా విగ్రహ ఫౌండర్ ఎస్.శ శిబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విగ్రహ కమిటీ సభ్యులు, పాస్టర్లు పాల్గొన్నారు. వైవీ సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

పల్లె ప్రజలకు ప్రథమ చికిత్స అందించండి

డీఎస్పీ రామాంజనేయులు

మార్కాపురం : పీఎంపీ సభ్యులు (ప్రైవేటు మెడి కల్ ప్రాక్టీషనర్స్) పల్లె ప్రజలకు ప్రథమ చికిత్స అందించటంలో ముందుండాలని డీఎస్పీ ఎన్.వి.రామాంజనేయులు అన్నారు. పీఎంపీ జిల్లా యూనిట్ 18వ వార్షికోత్సవ సభ జిల్లా అధ్య క్షుడు షేక్ మౌలాలి అధ్యక్షతన పట్టణంలోని మెడి కల్ అసోసియేషన్ హాలులో ఆదివారం నిర్వ హించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం అందేలోపు ప్రాథమిక చికిత్స చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. గ్రామాల్లో పీఎంపీ చేస్తున్న తాత్కాలిక సేవలను అభినందించారు. అసోసియేషన్ సెంట్రల్ యాక్షన్ కమిటీ చైర్మన్ వీటీటీ రాజు మాట్లాడుతూ పీఎంపీలకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం జీఓ విడుదల చేసింద న్నారు. త్వరలో విధివిధానాలు తెలియజేస్తామని చెప్పారు. సామాజిక సేవలో భాగంగా పీఎంపీలు వ్యాధులపై అవగాహన కల్పించి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

నూతన కార్యవర్గం
పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మార్కా పురం పట్టణానికి చెందిన షేక్ మౌలాలి 4వసారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బీవీ సుబ్బారావు, కార్యదర్శిగా విశ్వజిత్ కుమార్, సహాయ కార్యద ర్శిగా పఠాన్ ఆయుబ్‌ఖాన్, కోశాధికారిగా మార్కా


మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజనేయులు

పురం ఎంపీపీ ఎల్.మాలకొండయ్య, సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.జయ సూర్య, వేణుగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.కోటేశ్వరరావులు పాల్గొని మాట్లాడారు. అనం తరం గుంటూరుకు చెందిన జయతి హాస్పిటల్ వైద్యుడు రామ్ కందుల, లక్ష్మి మద్దినేనిలు వైద్య విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి వివిధ వ్యాధుల లక్ష ణాలు, జాగ్రత్తలు గురించి వివరించారు.

బాలుడి ఉసురు తీసిన ఈత సరదా

యర్రగొండపాలెం టౌన్ : ఈత సరదా బాలుడి ఉసురు తీసింది. ఈ సంఘటన మండలంలోని బోయలపల్లెలో ఆదివారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దుగ్గినేని సాయి (11) స్నేహితులతో కలిసి గ్రామానికి సమీపం లోని వంతెన వద్దకు వెళ్లాడు. అంతా నీటి గుంత లోకి దిగి ఈత కొడుతుండగా సాయి ప్రమాదవ శాత్తు లోతైన గుంతలో పడి మునిగిపోయాడు. స్నేహితులు కంగారు పడి గ్రామంలోనికి వెళ్లి సాయి తల్లిదండ్రులకు విషయం తెలిపారు. గ్రామస్తులు వంతెన వద్దకు వచ్చి నీటిలో గుంత లో చిక్కుకున్న బాలుడిని గుర్తించి బయటకు తీశారు. అప్పటికే సాయి మృతి చెందాడు. తల్లిదండ్రులు అంజయ్య, సరోజని కన్నీటిపర్యంతమయ్యారు. బంధువు ల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు యర్రగొండపాలెం చైతన్య హైస్కూల్ లో 6వ తరగతి చదువుతున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ రఫీ ఉద్దీన్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి వివరాలు సేకరించారు. బాలుడి తల్లిదండ్రులను విచారించారు.


సాయి మృతదేహం

ముస్లింల సంక్షేమానికి కృషి

– ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు అర్బన్ : ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు అన్నారు. కొణిజేడు బస్టాండ్ దగ్గర ఉన్న ఈద్గాలో రూ.35 లక్షల వ్యయంతో పూర్తిచేసిన ప్రార్థనా స్థలం ఫ్లోరింగ్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ముస్లింలకు షాదీఖానా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కబరస్థాన్‌లు అభివృద్ధి చేశామన్నారు. ముస్లింలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. తాగునీటి సమస్యపై మంత్రి దేవినేని ఉమాతో చర్చించినట్లు తెలిపారు. గుండ్లకమ్మ నీటిని నగరానికి తెచ్చేందుకు పైపులైన్ నిర్మాణం జరుగుతుందని, పూర్తయితే ప్రతిరోజు నీటి సరఫరా ఉంటుందన్నారు. ఎమ్మెల్యేతో పాటు నగరపాలక కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, మున్సిపల్ ఇంజినీర్ డి. సుందరరామిరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అన్వర్‌బాష, హనీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చిట్టి చేతులతో బొజ్జ గణపయ్య విగ్రహం



విగ్రహానికి పూజలు చేస్తున్న దృశ్యం

ఒంగోలు టౌన్: అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నారు. చిన్నారుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు వారితో రకరకాల బొమ్మలను తయారు చేయించే ప్రయత్నం చేస్తున్నారు. వినాయకచవితి వేడుకల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి స్వయంగా మట్టి వినాయక విగ్రహాన్ని తయారుచేసి తాను చదువుకుంటున్న అంగన్‌వాడీ కేంద్రానికి అందజేసింది. మంగమూరుడొంక లోని యానాదికాలనీ – మిలటరీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఎల్‌కేజీ చదువుతున్న దేవరపల్లి విష్ణుసాయి అనే నాలుగేళ్ల చిన్నారి అంగన్‌వాడీ కార్యకర్తలు కె.జయశ్రీ, డీ వరప్రమీల సహకారంతో మట్టి వినాయకుడిని తయారు చేసి కేంద్రంలో ఉంచి పూజలు చేశారు.

నాయీబ్రాహ్మణ, సాంస్కృతిక సంక్షేమ సంఘ కార్యవర్గం ఎన్నిక


ఒంగోలు: ఏపీ రాష్ట్ర నాయీబ్రాహ్మణ, సాంస్కృతిక సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షునిగా గుడిపాటి చంద్రశేఖర్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు పీవీ రమణయ్య సమక్షంలో స్థానిక ఎన్‌జీఓ హోంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన్ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వల్లూరి దుర్గాప్రసాద్‌ను, గౌరవ అధ్యక్షులుగా పాలేల నాగేశ్వరరావు, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.







గణపతి బప్పా మోరియా..!











వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం గణనాథుడు నిమజ్జనానికి తరలాడు. యువకులు, పిల్లలు, మహిళలు ఉత్సాహంగా గులాములు చల్లుకుంటూ డప్పు వాయిద్యాల నడుమ గణనాథున్ని నిమజ్జనానికి తరలించారు. ఒంగోలు నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందలాది గణనాథుని విగ్రహాలను కొత్తపట్నం తీరంలో నిమజ్జనం చేశారు.

- ఒంగోలు కల్చరల్, కొత్తపట్నం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి



గాంధీరోడ్డులో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎంపీ వైవీ

ఒంగోలు అర్బన్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. నగరంలోని పలు వినాయక విగ్రహాల వద్దకు ఆదివారం వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమరాజువారివీధిలో స్వర్ణకారులు ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ప్రత్యేపూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వర్ణకారులు ఎంపీ వైవీని సత్కరించారు. అనంతరం గాంధీరోడ్డులో గోల్డ్ అండ్ సిల్వర్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపానికి చేరుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం అభినందనీయమన్నారు. బంగారు వ్యాపారుల ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. దీనిలో అసోసియేషన్ అధ్యక్షుడు తాతా ప్రసాద్, ఇతర సభ్యులు పేర్ల రమేష్, నల్లమల్లి కుమార్, వేమూరి ఏడుకొండలు, గ్రంధి చెంచురామారావు, గుప్తాస్ రాజు, మధు, రమణ, జాని, శివ, నాగేశ్వరరావు, జెడ్‌ఆర్ యూసీసీ సభ్యులు వేమూరి సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు బాచిన చెంచు గరటయ్య, చుండూరి రవి, కేవీ రమణారెడ్డి, వై వెంకటేశ్వర్లు గంగాడ సుజాత తదితరులు ఉన్నారు.

257 విగ్రహాలు నిమజ్జనం

కొత్తపట్నం: మండల పరిధిలోని కొత్తపట్నం, మడనూరు బీచ్‌లు ఆదివారం కిటకిటలాడాయి. వినాయక ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఒంగోలు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చాయి. దీంతో కె.పల్లెపాలెం రోడ్డు కిటకిటలాడింది. ఆదివారం కొత్తపట్నంలో 168, మడనూరు బీచ్‌లో 89 విగ్రహాలను నిమజ్జనం చేశారు. తీరం వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనాలను రాముల వారి గుడి ఆవరణలో నిలిపివేశారు. అక్కడ నుంచి కాలినడకన భక్తులు బీచ్‌కు చేరుకున్నారు. విగ్రహం ఉన్న వాహనాలను మాత్రమే సముద్రం వద్దకు అనుమతించారు. విగ్రహాలకు తీరం వెంబడి మహిళలు పూజలు చేశారు. అలలు ఉధృతంగా ఉండటంతో పోలీసులు, మత్స్యకారులు భక్తులను అదుపు చేశారు. భక్తులు లోనికి వెళ్లకుండా మైక్‌తో ప్రచారం చేశారు. భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. పల్లెపాలెం నుంచి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పొలాల వైపు మళ్లించారు. అయితే ఎప్పటిలాగా ఈ ఏడాది సైతం సముద్రంలో స్నానం చేసిన తరువాత దుస్తులు మార్చుకునేందుకు వసతి లేక భక్తులు ఇబ్బంది పడ్డారు. ఒంగోలు రెండవ పట్టణ సీఐ దేవప్రభాకర్ తీరం వెంబడి పరిశీలన చేశారు. ఎస్సై ఆంజనేయులు సిబ్బందితో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నొరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకోస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) డుడుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుంద్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	



What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special
Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \leq y$
c) If $x < y$ d) If $x \geq y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345 + ?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⇒ 141
∴100% ⇒141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{\text{40\% of 480+60\% of 200+75\% of 120}}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
∴ $x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \leq y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ —— (i)
II. $8x + 9y = 34$ —— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.\%} = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి


కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



మతాలకతీతంగా జీవించాలి

– ముగిసిన హేతువాద సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న గోగినేని బాబు

చీరాల అర్బన్: మనిషి మతాలకతీతంగా జీవించాలని మానవతావాది, హేతువాది గోగినేని బాబు అన్నారు. బాబు గోగినేని ఫేస్‌బుక్ గ్రూప్, ఇండియన్ హ్యూమనిస్టులు సంయుక్తంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పట్టణంలోని కొత్తపేట వివేక విద్యాలయంలోని ఎం.ఎన్.రాయ్ భవన్‌లో నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల్లోని ఈ–విజ్ఞాన నిపుణులు, వృత్తి నిపుణులతో ఉపన్యాసాలు, చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. హేతువాది బాబు మాట్లాడుతూ మనిషి చేసుకున్న వాదమే మానవ వాదమని, దాన్ని సరిగ్గా అమలు చేయాలన్నారు. జేవీవీ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సమాజం మూఢ నమ్మకాలతో నిండిపోయిందని, చదువులతో సంబంధం లేకుండా జ్యోతిష్యాన్ని గుడ్డిగా నమ్ముతున్నారన్నారు. ఈ సందర్భంలో సైన్స్ గురించి ప్రచారం చేయడం అవసరమని అభిప్రాయపడ్డారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రేషనలిస్ట్ అసోసియేషన్ (అఖిలభారత హేతువాద సంఘాల సమాఖ్య) అధ్యక్షుడు ప్రొఫెసర్ నరేంద్రనాయక్ మాట్లాడుతూ శాస్త్రీయ వైద్యవిధానం కాని హోమియోపతి వంటి మూడో సైన్స్‌ను కేంద్ర మంత్రిత్వశాఖ ప్రోత్సహించడం తప్పన్నారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రజల్లో మూఢ విశ్వాసాలను అడ్డుపెట్టుకుని మోసగిస్తున్న దొంగబాబాలు, గురువుల ఆటకట్టించాలంటే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ తూర్పుగోదావరి జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ సోషల్ మీడియా సంస్కృతిలో భావోద్వేగాన్ని నియంత్రించుకుని ఉపయోగకరమైన చర్చ తోడ్పతుందన్నారు. హెల్త్ కేర్ ఇండస్ట్రీస్ నిపుణులు విశ్వనాథ్ జయంతి మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యసేవకు నిధులు కేటాయించడం చాలా అవసరమన్నారు. సాఫ్ట్‌వేర్ నిపుణుడు శరత్ తేజ మాట్లాడుతూ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ గురించి ఎన్నో అబద్ధాలు సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పలు రంగాలలోని ప్రముఖులు హాజరయ్యారు.

అనంతపురం అదుర్స్

368/6తో రికార్డు స్థాయి స్కోరు



బ్యాటింగ్ చేస్తున్న అనంతపురం జట్టు

ఒంగోలు: స్థానిక శర్మా కాలేజీ గ్రౌండులో ఆదివారం ప్రారంభమైన అండర్ 16 క్రికెట్ మ్యాచ్‌లో అనంతపురం జట్టు ఆటగాళ్లు అద్భుతంగా రాణించి అందరితో అదుర్స్ అనిపించుకున్నారు. తొలుత టాస్ గెలిచిన కర్నూలు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు తొలి వికెట్‌కు 164 బంతుల్లో 133 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. పి.అర్జున్ టెండూల్కర్, కెప్టెన్ యోగానంద్‌లు జట్టు స్కోరును పరుగులెత్తించారు. టెండూల్కర్ 74 బంతులు ఎదుర్కొని 4 బౌండరీల సాయంతో 49 పరుగులు చేసి అవుటయ్యాడు. మరో ఓపెనర్ యోగానంద్ 14 బౌండరీలసాయంతో 98 బంతుల్లో 86 పరుగులు చేసి అవుటయ్యాడు. ఎంకె దత్తారెడ్డి కూడా 75 బంతుల్లో 4 బౌండరీలు, రెండు సిక్సర్లతో 48 పరుగులు, బి.వినయ్ 6 బౌండరీలతో 48 పరుగులు చేసి బౌలర్లను బెంబేలెత్తించారు. జి.శ్రేయ మాత్రమే ఒక్కపరుగుకు అవుటయ్యాడు. ఆట ముగిసే సమయానికి కమల్ అజేయంగా 77 పరుగులు, ఎం.రూపేష్ 15 పరుగులతో క్రీజులో ఉన్నారు. మొత్తంగా తొలి రోజు ఆటముగిసే సమయానికి అనంతపురం జట్టు 81 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి ఆరు వికెట్ల నష్టానికి 368 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇది అండర్–16 విభాగంలో ఒంగోలు శర్మా కాలేజీ గ్రౌండులో ఒక రికార్డు. కర్నూలు జట్టులో కె.సునీల్ శేఖర్ పరుగులు భారీగానే ఇచ్చినప్పటికి నాలుగు వికెట్లు తీసి ఫర్వాలేదనిపించాడు. ఆట మొత్తంమీద 43 బౌండరీలు, రెండు సిక్సర్లు నమోదయ్యాయి. మంగళవారం మరికొంత స్కోరు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేయాలని అనంతపురం భావిస్తోంది. ఒక వేళ వర్షం పడితే ఇదే స్కోరు వద్ద తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని క్రీడానిపుణులు పేర్కొంటున్నారు.

కేక్స్ అండ్ కుకీస్ తయారీలో శిక్షణ

- సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి మూడు రోజుల పాటు
- నేటి నుంచే రిజిస్ట్రేషన్



ఒంగోలు : సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ బ్యాంకుపై ఉన్న శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ టూరిజం ఆవరణలో కేక్స్ అండ్ కుకీస్ తయారీలో మూడురోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణ మధ్యాహ్నం 2 గంటలకు ముగుస్తుంది. దీనిని వినియోగించదలచినవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవాలి. ఇందుకుగానూ ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాలి. ప్రతి రోజూ 7 వెరైటీల చొప్పున మూడు రోజుల్లో 21 వెరైటీల గురించి శిక్షణ ఉంటుంది. పూర్తి వివరాలకు 96663 72301 నంబర్‌ను సంప్రదించాలి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందిస్తారు.

సెమీఫైనల్‌కు చేరిన జట్లు

ఉత్సాహంగా నవోదయ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు



బాలికల మధ్య ఉత్సాహంగా సాగుతున్న షటిల్ బ్యాడ్మింటన్ పోటీ

ఒంగోలు: స్థానిక జవహర్ నవోదయలో జరుగుతున్న షటిల్‌బ్యాడ్మింటన్ రీజినల్ స్థాయి పోటీల్లో రెండో రోజు సెమీఫైనల్‌కు పలు జట్లు ఖరారయ్యాయి. ఈ పోటీలను జవహర్ నోవదయ కృష్ణా ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. పలువురు జేఎన్‌వీ ఫిజికల్ డైరెక్టర్లతోపాటు స్థానికంగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులు కూడా సహకారం అందిస్తున్నారు. క్రీడాకారుల మధ్య పోటీలు కూడా ఉత్సాహంగా సాగుతుండడంతో ప్రేక్షకుల మద్దతు కూడా తోడై ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. సోమవారం సెమీఫైనల్ పోటీలతో పాటు ఫైనల్ పోటీలు కూడా ముగించనున్నారు.

సెమీఫైనల్ పోటీలకు చేరుకున్న జట్ల వివరాలు

అండర్ 14 బాలుర సింగిల్స్ విభాగం: నార్త్‌కెనరా (పీఎస్ ప్రథమ్), తూర్పుగోదావరి (కె.రాము)

అండర్ 14 బాలికల సింగిల్స్ విభాగం: తూర్పుగోదావరి (జి.కావ్యశ్రీ), హసన్ (పర్వేజ్)

అండర్ 17 బాలుర సింగిల్స్ విభాగం: తూర్పుగోదావరి (బి.మన్నేంద్రస్వామి), కరైకల్ (సూర్యప్రకాష్)

అండర్ 17 బాలికల సింగిల్స్ విభాగం: ఎర్నాకుళం (మెర్విన్ జిన్నా), నార్త్ కెనరా (అనన్య కేఎస్)

అండర్ 19 బాలుర సింగిల్స్ విభాగం: కరైకల్ (ఎన్.ఎజ్రా), తూర్పుగోదావరి (అజితకుమార్)

అండర్ 19 బాలికల సింగిల్స్ విభాగం: మెదక్ (పద్మావతి), నార్త్ కెనరా (రమ్యా ఎస్)

అండర్ 14 బాలుర డబుల్స్ విభాగం: మెదక్ (జి.పరమ్ అండ్ ప్రజయ్), హసన్ (రక్షిత్ గౌడ్, భరతేశ్వర్)

అండర్ 14 బాలికల డబుల్స్ విభాగం: మెదక్ (జె.ఇందు, ఐ.సౌమ్య), హసన్ (జి.వైష్ణవి, ఎస్‌కె శ్రేయ)

my సెల్ఫీ గణేశ..!





నాగసాయి, కమ్మపాలెం, ఒంగోలు



వినాయక ప్రతిమతో యువకుడు



నాగభార్గవ్, ఒంగోలు

ఫొటోగ్రఫీ పాతప డింది. ఎవరి దగ్గరకో వెళ్లి 'ప్లీజ్ ఒక్క ఫొటో తీయరూ' అని వేడు కొనే అవసరం లేకుండా సెల్ఫీ వచ్చే సింది. అందుకే తమ ఇష్టదైవం గణాధిప తితో కూడా భక్తులు సెల్ఫీలు దిగి సంబర పడుతున్నారు.

– సాక్షి, ఒంగోలు



భాను తేజ, భవ్య, త్రిపురాంతకం



ఎస్‌కే రఫీ, చీకమకుర్తి



రాజా నాయక్, పీఆర్‌సీ తండా, పుల్లలచెరువు మండలం



సీహెచ్.విష్ణు, జమ్మనపల్లి, మార్కాపురం మండలం



శ్రీముగ్ధ , సాయిూస్ పేరడైజ్, ఒంగోలు



నమితి, నిషిత, చినగంజాం



భక్తి పారవశ్యంలో యువతి



మార్కాపురంలో నాణేలతో ఏర్పాటు చేసిన గణేశుడు



పాకల తీరంలో పోలీసు బందోబస్తు మధ్య..



చీరాల వాడరేవులో నిమజ్జన ఘట్టం



స్వర్ణలోని గలభపేటకు చెందిన యువకుల కేరింతలు

కలర్‌ఫుల్ గణపతి!

వేడుకగా నిమజ్జన ఘట్టం

ప్రతి స్ట్రీట్ రంగులతో కళకళ లాడింది. గల్లీగల్లీలో వేడుక జరిగింది. మైకుల హోరు.. కుర్రకారు జోరు.. భక్తుల కేరింతల నడుమ తీన్‌మార్ డ్యాన్సులతో గణపయ్య నిమ జ్జన ఘట్టానికి తరలివెళ్లాడు. ఆదివారం సెలవు కూడా కలిసి రావడంతో జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలో వేలాదిమంది పాల్గొన్నారు. తమ ఇష్టదైవానికి మనస్ఫూ ర్తిగా నమస్కరించి ప్రతిమలు నీటిలో వేశారు. ప్రసాదాలు స్వీకరించి ఇంటిదారి పట్టారు.

– సాక్షి, ఒంగోలు



దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులో తరలుతున్న విగ్రహాలు



సొంత కారుపై గణపయ్య.. ఒంగోలు నుంచి తరలుతున్న ప్రతిమలు..



యర్రగొండపాలెంలో మొక్కజొన్న కండెలతో ఏర్పాటు చేసిన ప్రతిమ



బేస్తవారిపేటలో నిమజ్జనం సందర్భంగా ఉట్టి కొడుతున్న మహిళలు



చీమకుర్తిలో దేవతామూర్తుల వేషధారుల మధ్య నిమజ్జనం



వేటపాలెంలో విఘ్నేశ్వరుడ్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు



కనిగిరిలో యువకుల సందడి



కొత్తపట్నం సముద్ర తీరం ఇలా..